APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



అత్యుత్తమ సీఎండీగా ఎన్.బలరామ్ 2లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 20- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 25 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




## గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం! సీఎం రేవంత్ రెడ్డి

- పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి
- రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణ మూడు భాగాలుగా విభజించాం!
- 70 కిలోమీటర్ల మెట్రోను150 కిలో మీటర్లకు విస్తరించాలని నిర్ణయం
- ఎలివేటెడ్ కారిడార్లు,ఎలక్ట్రిక్ వాహనాలు ఎక్కువ ఉండేలా చూస్తాం
- దేశంలోనే డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ తొలిస్థానంలో ఉంది
- మోదీ ఒకరోజు నాఫ్రెండ్ అంటారు మరొక రోజు సుంకాలు పెంచుతారు

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని, మరింత అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గుజరాత్‌లోని సబర్మతి తీరంలా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీకి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ప్రాజెక్టును కూడా కేంద్రాన్ని కోరినట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 2047 నాటికి తెలంగాణరాష్ట్రం ముఖ్యంగా ఎక్కడ అభివృద్ధి చెందబోతుందో, ఇంకా రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ప్రైవేట్ రంగం పాత్రపైకూడా ఆయన ప్రస్తావించారు తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో అభివృద్ధి ప్రణాళికను రూపొందించామని ఆయన వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీలో జరిగిన పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సులో కీలక ప్రసంగం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు అవకాశాలు, పెట్టుబడులు, పర్యావరణ పరిరక్షణ, ఇతర ముఖ్య అంశాలపై ప్రసంగించారు. రాజకీయ సంకల్పం ముఖ్యమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలన కోసం రాజకీయ సంకల్పం ఎంత ముఖ్యమో చెప్పారు. పరిపాలనను

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ పర్యటనలో రేవంత్ రెడ్డి

- హస్తిన చేరుకున్న తెలంగాణ సీఎం
- ఇన్వెస్టర్ల సమావేశం లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- బీజినెస్ స్టాండర్డ్ ఎడిటర్ మోడరేట్ 12వ వార్షిక ఫోరమ్ తో ప్రసంగం
- అధిష్టానం పెద్దలతోపాటు , పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

2లో..

## జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో కాంగ్రెస్‌కు సురుకు పెట్టాలి

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

- కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ కావాలో ప్రజలే తేల్చుకోవాలి
- ఓట్ చోర్ అంటున్నరాహుల్,మోడీని మోసగాడనేఅదానీకిరేవంత్ మద్దతు



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :

420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు ఇచ్చారు.పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకు పెట్టాలన్నారు.పొరపాటున ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారుకావాలో? కాంగ్రెస్,

మిగతా 2వ పేజీలో..

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

**ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు**



న్యూఢిల్లీ- నీలగిరివార్త :

ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా

మిగతా 2వ పేజీలో..



## 22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామీణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం. హరీశ్‌రావు

- కేసీఆర్ గ్రామ పాలన వ్యవస్థను బలంగా చేస్తే, కాంగ్రెస్ కుప్పకూల్చింది
- గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీ లేరు, స్థానిక సంస్థల ఎన్నికలు లేవు
- కుట్రపూరితంగా గ్రామ పాలనను నాశనం చేసిన రేవంత్ వైఫల్యం



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :

కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల పాలన లో గ్రామీణవ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేయబడింది అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గ్రామ పాలనవ్యవస్థను బలంగా చేస్తే, కాంగ్రెస్ కుప్ప కూల్చిం. గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్లకు డిజిల్ పోయించే డబ్బులు లేక మూలన పడేసిన దుస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. బతుకమ్మ పండుగ పూట కూడా వీధిదీపాలు వెలగక గ్రామాలు చీకటిలో ఉన్నాయి. రహదారులు, డ్రైనేజీలు మరమ్మతులు లేక గ్రామాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీ లేరు, స్థానిక సంస్థల ఎన్నికలు లేవు. గ్రామాల్లో సర్పంచ్ లేరు, ఎంపీటీసీ లేరు, స్థానిక సంస్థల ఎన్నికలు లేవు. కాంగ్రెస్ నిర్లక్ష్యానికి మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యింది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం.తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగను

మిగతా 2వ పేజీలో..



## రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

- మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్ని రోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ రెడ్డికి చురకలంటించారు.

2లో..



## యూరియా కష్టాలు!

- టోకన్ల పంపిణీలో తోపులాట
- ఖమ్మం జిల్లా కారేపల్లిలో ఘటన
- లారీలోడ్‌కు 3వేలమంది రైతులు



## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

2లో..

## ఫోన్ కేసు కూడా చూడండి!

- ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి..
- అప్పగించే యోచనలో సర్కారు
- త్వరలో నిర్ణయం తీసుకునే ఛాన్స్
- ఇప్పటికే సీబీఐకి కాళేశ్వరం కేసు



హైదరాబాద్- నీలగిరివార్త :

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులో భాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో

మిగతా 2వ పేజీలో..

## కాంట్రాక్టు నియామకాల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు.

- రిటైర్డ్ ఐఏఎస్ శాంతికుమారి నేతృత్వంలో కమిటీఏర్పాటు
- ఏయే శాఖల్లో ఎంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రస్తుతం పని చేస్తున్నారు?
- అవసరమైన చోట నియామకాలు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- దీంట్లో తాము జోక్యం చేసుకోబోమని అవసరాన్ని గుర్తించేది అధికారులే!



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :

తెలంగాణలో కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలకఆదేశాలు జారీ చేశారు. అవసరమైన చోట మాత్రమే ఈ నియామకాలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోబోమని, అవసరాన్ని గుర్తించే బాధ్యత అధికారులదేనని సీఎం తేల్చి చెప్పారు. కాగా ఉద్యోగుల నియావ కల పై రిటైర్డ్ ఐఏఎస్ శాంతికుమారి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఏయే శాఖల్లో ఎంతమంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు? వారి నియామకాలకు ఆర్థిక శాఖ అనుమతి ఉందా?ఎంతమంది ఆధార్, బ్యాంక్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు? ఏయే శాఖల్లో పనిభారం ఎక్కువగా ఉంది? ఎక్కడ కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అవసరం

మిగతా 2వ పేజీలో..

## సమర్థ నీటి నిర్వహణతో కరువును తరుముదాం

- భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది
- డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ పూర్తి
- ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా
- నదుల అనుసంధానానికి తాము సిద్దంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి- నీలగిరివార్త :

నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..



## సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు

**మావోయిస్టు నేత జగన్ కీలక ప్రకటన!!**

**బహిరంగ ప్రకటనకు ఖండన**

హైదరాబాద్- నీలగిరివార్త :

కామ్రేడ్ సోను పద్ధతిపై అధికారిక ప్రతినిధి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని దెబ్బతీస్నతందని అన్నారు. సోను అనుసరించిన పద్ధతి అర్థం కావటం లేదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఉద్యమాన్ని విడిచిపెట్టాలని భావిస్తే పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని చెప్పారు.



తన అభిప్రాయాన్ని పార్టీ విభాగాలకు పంపించి ఉంటే జవాబులు దొరికేవి అన్నారు. అది చేయకుండా,

మిగతా 2వ పేజీలో..



# ఢిల్లీ పర్యటనలో రేవంత్ రెడ్డి

- అధిష్టానం పెద్దలతోపాటు , పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హస్తిన చేరుకున్నారు. ఢిల్లీలో జరగనున్న ఇన్వెస్టర్లసమావేశంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి. బీజినెస్ స్టాండర్డ్ ఎడిటర్ మోడరేట్ 12వ వార్షిక ఫోరమ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగించనున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అద్యక్షుడు సీఈఓ,నార్వే మాజీ యూనియన్ మంత్రి బోర్డ్ బ్రెండేతో ప్రత్యేక భేటీ కానున్నారు. అమెజాన్, కార్ల్స్ బర్గ్, కార్లైల్, గోద్రెజ్, ఉబెర్ కంపెనీల ప్రతినిధులతో పెట్టుబడుల పై విడివిడిగా సమావేశాల్లో పాల్గొననున్నారు. అదే విధంగా కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో పాటు, పలువురు కేంద్ర మంత్రులతో కలిసే అవకాశం ఉంది.



## చండీగఢ్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ

నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :

చండీగఢ్ లోని సి.ఎస్.ఐ.ఆర్, సి.ఎస్.ఐ.ఓ పరిశోధన, రూపకల్పన జాతీయ ప్రయోగశాలలో సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో శాస్త్రవేత్తలు సాధించిన విజయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ప్రదర్శనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీతో కలిసి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతు శాస్త్రీయ పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన స్వదేశీ టెక్నాలజీలు జాతీయ ప్రగతికి, గ్రామీణ పరిశ్రమల ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. పరిశోధన, పారిశ్రామిక అమలు, పాలసీ రూపకల్పన మధ్య బలమైన అనుసంధానం ఉన్నప్పుడు మాత్రమే దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామీణ పరిశ్రమలు, సాధారణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే టెక్నాలజీల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. ప్రదర్శనలో ఆప్టికల్, ఎలక్ట్రో–మెకానికల్ సిస్టమ్స్, హెల్త్‌కేర్ టెక్నాలజీస్, పర్యావరణ పరిశీలన పరికరాలు, స్మార్ట్ సెన్సార్స్, ఆటోమేషన్ వ్యవస్థలు వంటి 200కు పైగా ఆవిష్కరణలు ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. సి ఎస్ ఐ ఆర్ అధికారులు స్వదేశీ టెక్నాలజీ జాతీయ భద్రతను బలోపేతం చేయడంతో పాటు నూతన వ్యాపారావకాశాలు, నైపుణ్యాల పెంపు, ఉపాధి సృష్టి సాధ్యమవుతుందని వివరించారు.

## రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

**మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపా ల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్‌రెడ్డికి చురకలంటించారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

## కరువును తరుముదాం

మొదటిపేజీ తరువాయి..

సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ– ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు.

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అత్యుత్తమ సీఎండీగా అవార్డు అందుకున్న ఎన్.బలరామ్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీ.ఎండీగా ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ అవార్డ్ ను సి అండ్ ఎండీ ఎన్. బలరామ్ అందుకున్నారు. సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకవెళ్తూ గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణచర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కించుకున్నారు. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీ.ఎండీ.గా ఎంపిక చేసి ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును గురువారం బెంగుళూరు కేంద్రంగా జరిగిన సదస్సులో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్‌కత్తా) ఛైర్మన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడం పై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేస్తూ ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.







## గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా

# మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం!

మొదటిపేజీ తరువాయి..

ప్రభావవంతంగా నిర్వహించడానికి సక్రమమైన రాజకీయ సంకల్పం అవసరం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణను మూడు విభాగాలుగా కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా విభజించినట్టు పేర్కొన్నారు. కోర్ అర్బన్ ప్రాంతంలో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. ఇక్కడ కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించాం. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047 రూపొందించాం. మా ఆలోచన భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించడం అని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో 70 కిలోమీటర్ల మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరించాలని నిర్ణయించాం. ప్రస్తుతం 5 లక్షల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారు. ఈ సంఖ్యను 15 లక్షలకు పెంచే లక్ష్యంతో మేము పనిచేస్తున్నాం అని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో సబర్మతీ తీరంలా, మూసీ రివర్‌ఫ్రంట్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టాం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు ఎక్కువగా ఉండేలా చూస్తున్నాం. అందుకోసం ఈవీలకు రాయితీలు ప్రకటించాం. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేపడతాం. ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసాం. శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి అనుసంధానం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడుల ఆహ్వానంతో పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తాం. తెలంగాణలో పెట్టుబడుల భద్రత ఉంటుంది అని సీఎం తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. దేశంలోనే డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ తొలి స్థానంలో ఉంది. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ”ను ఏర్పాటు చేశాం. ఈ యూనివర్సిటీ నుంచి చదివినవారికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో ఒలింపిక్స్ పతకాలు సాధించే లక్ష్యంతో, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం అని ప్రకటించారు. తెలంగాణ భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలనే ప్రణాళిక ఉంది. 2025, డిసెంబర్ 9 న, తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో మనకు నష్టం జరుగుతోంది. ఆయన ఒక రోజు మోదీ నా ఫ్రెండ్ అంటారు, మరొక రోజు సుంకాలు పెంచుతారు అని సెటైర్లు వేశారు.

## కూపన్ల పంపిణీలో తోపులాట

**ఖమ్మం :** యూరియా కష్టాలు తప్పడం లేదు. రైతులు బారులు తీరి కొట్టుకునేంత స్థితికి వస్తున్నారు. తాజాగా జిల్లా కారేపల్లిలో యూరియా కోసం వేలసంఖ్యలో రైతులు బారులు తీరారు. ఐదు రోజులుగా యూరియా సరఫరా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. లారీ లోడు యూరియా వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా రైతులకు అధికారులు కూపన్లు ఇచ్చే పక్రియ చేపట్టారు. దీంతో కారేపల్లి మండలంలోని 41 పంచాయతీల నుంచి 3వేలకు పైగా రైతులు కూపన్ల కోసం క్యూలైన్లలో నిలుచున్నారు. ఈ క్రమంలో పలుమార్లు తోపులాట చోటుచేసుకుంది.

## ఫోన్ కేసు కూడా చూడండి!

మొదటిపేజీ తరువాయి..

కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సీబీఐకి అప్పగించింది. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.

## సాయుధ పోరాట

# విరమణ ఆలోచనే లేదు

మొదటిపేజీ తరువాయి..

ఈ విధంగా బహిరంగంగా ప్రకటిస్తే పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుతుందని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టమే తప్ప ఉపయోగపడదని పార్టీతేల్చి చెప్పింది. “దేశంలోని ఏపార్టీ అయినాఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని చూస్తారా.” అని జగన్ ప్రశ్నించారు. అటువంటిది, రహస్య పార్టీ, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన యుద్ధ చర్యలు అమలు అవుతున్న వేళ మంచిగా ఆలోచించేవారు ఇలా చేయరని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలోపై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, అనవసరంగా నష్టపోవాలని ఎవరూ అనుకోవడం లేదని పార్టీ తెలిపింది. అయితే, ఈ సమస్యకు పరిష్కారం బహిరంగ ప్రకటనలతో అయ్యేది కాదని, భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు సహజంగానే జరుగుతాయని అర్థం చేసుకోవాలని సూచించింది. కామ్రేడ్ సోను ప్రకటన పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని, దీనితో గందరగోళ పడాల్సిన అవసరం లేదని అధికార ప్రతినిధి తేల్చిచెప్పారు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యం అన్నారు. ఫాసిస్ట్ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలి అని పార్టీ తన శ్రేణులకు, విప్లవ అభిమానులకు పిలుపునిచ్చింది. కాగా.. గత కొన్నేళ్లుగా దేశంలోని మావోయిస్టు విప్లవోద్యమ శిబిరాన్ని కకావికలం చేస్తున్నాయి. ఇప్పుడు ఆ శిబిరమే చీలిపోయిందన్న వాదన బలంగా వినిపించే ఘటన చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు మావోయిస్ట్ పార్టీని 2026 మార్చి నాటికి సమూలంగా నిర్మూలిస్తామని బహిరంగంగా ప్రకటిస్తోంది. ఆ దిశగానే నిర్మూలన చర్యలు తీవ్రతరం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ కేంద్ర కమిటీ కీలక నాయకుడు ‘సాయుధ పోరాటాన్ని



విరమిస్తున్నట్లు’ ప్రకటించడం విప్లవ శిబిరంలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. ఈ ప్రకటనపై మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి ‘జగన్’ తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అది పార్టీ నిర్ణయం కాదని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టం కలిగిస్తుందని ఒక ప్రత్యేక పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నాయకత్వంపై యుద్ధ దాడులు తీవ్రంగా కొనసాగుతున్న ఈ క్లిష్ట సమయంలో వచ్చిన ఈ తాజా ప్రకటన పార్టీలో అంతర్గత విబేధాలు, ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు చాలా ఏళ్ల నుంచి పథకాలు రచిస్తోంది. ‘కగార’ అనే పేరుతో భారీ స్థాయి యుద్ధ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల లక్ష్యం కేవలం క్యాడర్ మాత్రమే కాదు, నాయకత్వాన్ని, సహకరించే ప్రజలను కూడా నిర్మూలించడమేనని మావోయిస్టులు ఆరోపిస్తోంది.ఈ ఆపరేషన్ ఫలితంగా మావోయిస్టు పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. మే 21న జరిగిన దాడిలో ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ చనిపోయారు. అంతేకాకుండా, జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజరల్ రవి, మోడెం బాలకృష్ణ, పరేవశ సోరెన్ కూడా మృతి చెందారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ వంటివారు కూడా కన్నుమూశారు. ఈ భయంకరమైన దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొంతమంది రాష్ట్ర కమిటీ సభ్యులు, కింది స్థాయి కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితోనే సరెండర్ అయ్యారని ప్రస్తుతం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు జగన్.

## కాంగ్రెస్‌కు సురుకు పెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ బేకార్ గాళ్ళు కావాలో ప్రజలే తేల్చుకోవాలని కేటీఆర్ అన్నారు తెలంగాణ రక్షగా,గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే, బీజేపీ కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందని అన్నారు.రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్,గీతక్క ,సీతక్క,సురేఖ అక్కలు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బీజేపీల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వంఅని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్న పరిస్థితి తెల్సుకోవాలి చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సీబీఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో?చెప్పాలని ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## గామీణ వ్యవస్థ నిర్వీర్యం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. బతుకమ్మ పండుగ ఏర్పాట్లు లేవు, ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఎమ్మెల్యేల ఎసీడీపీ నిధులు విడుదల చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటోంది ప్రభుత్వం. అభివృద్ధి పనులు పూర్తిగా ఆగిపోయి ప్రజలపై భారం పడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కంటే ఎక్కువ ఢిల్లీలో ఉంటున్నారు.. పాలన గాలికి వదిలేశారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు కుట్రపూరితంగా గ్రామ పాలనను నాశనం చేసే రేవంత్ వైఫల్యం అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## కాంట్రాక్టు నియామకాల విషయంలో కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి..

ఉంది? ఈ అంశాలపై శాంతికుమారి కమిటీ నివేదికను తయారు చేస్తోంది.ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది కాగా ఈ నియామకాలపై జరిగిన సమీక్షాసమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎవరినీతొలగించమని నేను చెప్పను, అలాగే ఎవరినీ తీసుకోవాలని కోరను. అవసరం ఉందో లేదో మీరే గుర్తించాలి అని కమిటీకి సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని, దీనివల్ల అవినీతికి ఆస్కారం ఏర్పడిందని అన్నారు. కొన్ని శాఖల్లో ఏజెన్సీలు, అధికారులు కుమ్మక్కై ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల జీతాలు చెల్లిస్తున్నారని, మరికొన్ని చోట్ల జీతాలు డ్రా చేస్తున్నా సిబ్బంది పనిచేయడం లేదని ఫిర్యాదులు అందాయని సీఎం అన్నారు. ఉద్యోగుల నియామకాల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఇందుకు కమిటీదే పూర్తిబాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

మొదటిపేజీ తరువాయి..

ఓట్ల తొల గింపునకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త


## కాలనీ సమస్యలు పట్టించుకోని కమిషనర్ పై ఫిర్యాదుల వెల్లువ

### - 16వ వార్డ్ లో కలెక్టర్ పర్యటన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ పట్టణ పరిధిలో శుక్రవారం రోజున స్థానిక 16 వ వార్డు వినాయక్ నగర్ పరిసర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ పర్యటిం చారు. ఈ సందర్భంగా గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమై కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందికరంగా మారడంతో కాలనీవాసులు ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి కాలనీవాసులతో మాట్లాడారు. అధికారులతో తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్ కాలనీ వాసులు, కాలనీ అధ్యక్షులు చింతల లింగం, కోశాధికారి సునీల్ కుమార్, శ్రీనివాస్, ఎంపీ ఓ తిరుపతి, రాజు,రంజిత్,కృష్ణ తదితరులు ఉన్నారు.



## హిందీ దివస్ గీతం ను ఆవిష్కరించిన డిఇఓ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హిందీ ఉపాధ్యాయులు గఫూర్ శిక్షక్ రచించి రూపొందించిన హిందీ గీతం పాట సిడి ని శుక్రవారం రోజున జిల్లా విద్యా శాఖాధికారి రాజు తన కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ పాట లో హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేసేల ఈ పాటను రూపొందించినట్టు గఫూర్ శిక్షక్ అన్నారు.
సింగర్ సుధ ఈ పాటను చక్కగా పాడగా ప్రసిద్ధ సంగీత దర్శకులు అష్ట గంగాధర్ సంగీతాన్ని అందించారని హిందీ భాషా ప్రేమికులు ఈ పాటను ఆదరించాలన్నారు. గఫూర్ శిక్షక్ సాంగ్స్ లో ఈ పాటను చూడ వచ్చు అని అన్నారు. హిందీ భాష నే కాకుండా తెలుగు భాషల్లో కూడా మంచి రచనలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో సైన్స్ అధికారి సిద్ధరాములు, హిందీ ఉపాధ్యాయులు ఆది నారాయణ, సురేష్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన వస్తుందని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోహముజీబ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ జోహ, కంటి వైద్యాధికారి డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన వస్తుందని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ జోహాముజీబ్ తెలిపారు. ఈనెల 17 తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు షుగర్ , బిపి, గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం కంటి వైద్య డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వ్యాధిగాస్తుల కొరకు టీబి, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ నవనిత, సుమలత, ఫార్మసీ ఆఫీసర్స్ సంధ్య, దీప్తి, ఏఎన్ఎంఎస్ విమల, ఆసియా, ఆశా వర్కర్స్ పావని, మల్లేశ్వరి, లక్ష్మి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం టిడిపి నేత భీమరాజు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పేదల సంక్షేమానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని టిడిపి నేత భీమరాజు అన్నారు. మండలంలోని దిబ్బపాలెం శివారు కట్టవాని అగ్రహారం గ్రామంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు మండలాలు అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామస్తులు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### - జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.
ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. గ్రామల్లో గుడుంబా, గంజాయి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని, నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్ ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్సీ ఎస్టీలకు మానిటరీ బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. అందుకు



జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి , డీఈఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యూఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి, ఏసీపీ లు రవీందర్, వెంకటేష్ ఎస్ హెచ్ వో లు విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిరాదరణ కలిగిన బాలలకు విద్య అందించుట అందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్లోని ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ నందు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్ కు వలస వచ్చి తల్లిదండ్రులతోపాటు విద్యా వసతులు లేకుండా ఉండి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బాలలకు ఈరోజు ఎడ్యుకేషనల్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ యూనిట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీసు ఇతర శాఖల సహకారంతో బడి బయట ఉన్న పిల్లల్ని, బాల కార్మికులు నిరాదరణ కలిగిన పిల్లల్ని గుర్తించడం మరియు రెస్క్యూ చేయడం జరిగింది అనంతరం వారి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు అయితే పూర్తిస్థాయి పునరావాసం పిల్లలకు జరగాలంటే వారికి విద్య అందించడమే ప్రాథమిక లక్ష్యం అని దానిలో భాగంగానే ఈరోజు ఈ యొక్క పాఠశాలలో బీహార్ ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చిన సుమారు 62 మంది పిల్లల్ని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అడ్మిట్ చేసి వారికి కావలసిన పూర్తి సహకారాలను అందించడం జరుగుతుంది తెలిపారు.
ఈ సందర్భంగా హాజరైన బాలలతోటి మాట్లాడుతూ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని దాన్ని సాధించడానికి చదువు అనేది ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు పిల్లలందరూ ఒక లక్ష్యం తో చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల్ని ఎవరైనా తల్లిదండ్రులు గాని ,వ్యాపారస్తులు గాని పనిలో పెట్టినట్టయితే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు . ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ ఈస్టు జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ అంకిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి చొరవ తీసుకోవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రథమం అని దీని



కొనసాగింపుగా ఇతర వర్క్ సైట్లల్లో కూడా పిల్లలకందరికీ చదువుకునే లాగున పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని దీనికి దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహాయంతో పిల్లలకు ఉచితంగా బ్యాగులు పుస్తకాలు ఇతర సామాగ్రిని అందజేయడం జరిగింది మరియు ఈ వలస వచ్చిన బాలుల కొరకు ప్రత్యేకంగా డాన్ బాస్కో సహకారంతో ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేశారు వారికి చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.
ఈ యొక్క కార్యక్రమం నందు మామునుర్ ఏసీపీ శ్రీ వెంకటేష్ ,ఏనుమాముల ఎస్హెచ్ఓ సురేష్ కుమార్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వి వసుధ ,ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, డాన్ బాస్కో ఎన్జీవో ఫాదర్ కోసి ,సంస్థ కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ ,ఎం అజయ్ కుమార్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్ ఐ సుధాకర్, శ్రీనివాస్ రామారావు, భాగ్యలక్ష్మి సమయుద్దిన్, పాషా ఏనుమాముల పి స్ ఎస్ ఐ లు రాజు, రాజు, సిబ్బంది, తదితరులతోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ మాసం 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు అంగన్వాడీ కేంద్రలలో ప్రత్యేక కార్యక్రమలు వేములవాడ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టులో అన్ని అంగన్వాడి కేంద్రాలలో రోజుకు ఒక్క ప్రోగ్రామ్ చేయటం జరుగుతుంది అని తెలిపారు శు క్రవారం రోజున వేములవాడ పట్టణం లో గాంధినగర్ జాత్రగ్రౌండ్ బద్దిపోచమ్మవీది ఓల్డ్ అర్బన్ కాలనీ అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ అంజమ్మ పోషణ అభియాన్ ఇంచార్జి రాజకుమార్ పాల్గొన్నారు సీడీపీఓ సౌందర్య మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో దొరికె ఎక్కవ పోషక విలువలు కలిగినే ఆహరం తీసుకోవాలని చెప్పటం జరిగింది మరియు చెక్కర తక్కవగా ఉండేవి తీసుకోవాలి మూనిగాకు పప్పులు ఎక్కువగా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు గాంధినగర్ జాత్రగ్రౌండ్ బద్దిపోచమ్మవీది ఓల్డ్ అర్బన్ కాలనీ అంగన్వాడి సెంటర్ల టీచర్లు శ్రీవాణి సరస్వతి మునెమ్మ జ్యోతి ఆయాలు తల్లులు గర్భిణీ లు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ట్రాన్స్ జెండర్ లకు బతుకమ్మ, దసరా, స్వంత కానుక అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

### - టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణంలోని బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా ట్రాన్స్ జెండార్ల కు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చీరెలు అందించారు. కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 20మంది ట్రాన్స్ జెండర్లకు పండగ సందర్భంగా చీరెలను అందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్, జూలూరి సుధాకర్,చాట్ల వంశీ,తాటి లావణ్య ప్రసాద్,మామిడ్ల రమేష్,రంగా రమేష్ గౌడ్,బల్ల శ్రీనివాస్,కిరణ్, నిరంజన్,యూత్ సభ్యులు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# పేద ప్రజలకు అందే వైద్యం,పేద విద్యార్థులకు అందే విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం

**నీలాగిరి.వార్త:సెప్టెంబర్ 19**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "చలో మెడికల్ కాలేజ్" ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని అడ్డుకోడానికి నిరసన కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ,రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరి,మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,ఆలూరు రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బుసినే చంద్రశేఖర్,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆలూరు బుసినే చంద్రశేఖర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో చలో మెడికల్ కాలేజ్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు బుట్టా రేణుక మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిదే అని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా వైద్య విద్య, వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల వరకూ చేరేలా ఆయన నిర్ణయాత్మకంగా ముందడుగు వేశారని వివరించారు.

ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకున్నాయని,మిగిలినవి కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని చెప్పారు.ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే, ఐదు నియోజకవర్గాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుంది. ఈ కాలేజీలు పేదల పిల్లలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతోనే ఏర్పాటయ్యాయి ఇలాంటి పేదల కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రస్తుతకూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి "పశువుల దొడ్డి"లా మార్చిందని విమర్శించారు.ప్రజలకు లాభం చేకూర్చాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైవేటీకరణ జీవో పేదలకు




విద్య, వైద్యం దూరం చేసే కుట్రేనని అన్నారు. వెంటనే ఆ జీవోను రద్దు చేసి, ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని డిమాండ్ చేశారు."ప్రజల భవిష్యత్తును దోపిడీకి గురిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలతో కలిసి ప్రతిఘటిస్తాం. రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే, ఈ ప్రైవేటీకరణను రద్దు చేసి పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించేలా మేము ముందడుగు వేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## గిద్దలూరు లో ముగిసిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు

### మెరిసిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆణిముత్యాలు

**గిద్దలూరు, సెప్టెంబర్ 19, నీలగిరి వార్త ప్రతినిధి:**

గిద్దలూరు మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్ కం టోర్నమెంట్ ఆటల పోటీలు సెప్టెంబర్ 17, 18 తేదీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సిద్దేశ్వర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అనేక క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచారని అన్నారు.అండర్-14 విభాగంలో వాలీబాల్ 6 గురు, బ్యాడ్మింటన్ లో ఇద్దరు,ఖో ఖో లో 9 మంది,అలాగే అండర్-17 విభాగంలో వాలీబాల్ 6 గురు,బ్యాడ్మింటన్ ఇద్దరు, చెస్ ఒకరు పథకాలు సాధించి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయి పాఠశాల జెండా ఎగురవేశారన్నారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సిద్దేశ్వర శర్మ , పి ఈ టి మాస్టర్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం విద్యార్థుల కృషి, ఆటగాళ్ల నైపుణ్యం మరియు శిక్షకుల సలహాల ప్రతిఫలమని వారు పేర్కొన్నారు.ఇదే ఊపుతో జిల్లాస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని ఆశిస్తున్నాం" అని శర్మ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




## అత్యుత్తమ సీ.ఎండీగా అవార్డు అందుకున్న ఎన్. బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీ.ఎండీగా ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ అవార్డ్ ను సి అండ్ ఎండీ ఎన్. బలరామ్ అందుకున్నారు. సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకవెళ్తూ గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కించుకున్నారు. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీ.ఎండీ.గా ఎంపిక చేసి ప్రతిష్టాత్మక ఏ.సి.యా పసిఫిక్ హెచ్.ఆర్.ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును గురువారం బెంగుళూరు కేంద్రంగా జరిగిన సదస్సులో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్ కత్తా) ఛైర్మన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడం పై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేస్తూ ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.



## మార్కాపురంలో జాబ్ మేళా 248 మంది అభ్యర్థులు హాజరు, 94 మందికి ఉద్యోగాలు

**మార్కాపురం, సెప్టెంబర్ 19,నీలగిరి వార్త ప్రతినిధి...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏ పి ఎస్ ఎస్ డీ సీ) ఆధ్వర్యంలో నైపుణ్యం పోర్టల్ ద్వారా జాబ్ మేళా సెప్టెంబర్ 19న ప్రకాశం జిల్లా మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగానిర్వహించబడినదనీ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇందిరా దేవి , జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతిరోజూ కృషి చేస్తోంది. ఇలాంటి జాబ్ మేళాలు యువతకు కెరీర్ ప్రారంభానికి గొప్ప వేదిక. ప్రతి యువకుడు, యువతీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. శ్రీనివాస చారి ప్లేస్‌మెంట్స్ ఇన్‌ఛార్జ్,మాట్లాడుతూ ఏ పి ఎస్ ఎస్ డీ సీ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందగలుగుతారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది షేక్. ఫిరోజ్ గాంధీ, నదన్ బాబు,ఎస్ ఈ ఈ డి ఏ పి ప్రతినిధులు అజయ్, శ్రీను తదితరులు సహకరించారు. మేళాలో పాల్గొన్న అభ్యర్థులు ఇంటర్వ్యూలలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 248 మంది అభ్యర్థులు హాజరై, అందులో 94 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు.



## మార్కాపురం, పెద్దారవీడు మండలాల్లో కలెక్టర్ పర్యటన

### గొట్టిపడియ గ్యాప్, ఆర్ ఆర్ కాలనీ, వైద్య కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ పి. రాజాబాబు

**మార్కాపురం, సెప్టెంబర్ 19,నీలగిరివార్త ప్రతినిధి:**

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు , శుక్రవారం నాడు మార్కాపురం, పెద్దారవీడు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు.పర్యటనలో భాగంగా, తొలుత గొట్టిపడియ గ్యాప్ ఇంటేక్ పాయింట్ సందర్శించిన కలెక్టర్ , అక్కడి నుండి పశ్చిమ ప్రకాశం ప్రాంత ఆవాసాలకు చేపట్టిన మంచి నీటి సరఫరా పథకంను





సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు పథకం యొక్క ప్రాధాన్యత, పురోగతిపై కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. తరువాత కలెక్టర్ పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు వద్ద వెలిగొండ ప్రాజెక్ట్ భాగంగా నిర్మిస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీని పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పన, పునరావాస అభివృద్ధిపై అధికారుల నుండి సమాచారం పొందారు.అంతేగాక, కలెక్టర్ పి. రాజాబాబు మార్కాపురం, రాయవరం వద్ద నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు.ఈ పర్యటనలో కలెక్టర్‌తో పాటు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, వెలిగొండ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల చార్జీలు 50 శాతం పెంపు? టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ

టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారం లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం

తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకయ్యే కనీస ధరలసవరణ

పండుగలసమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోమాత్రమే పెంపు వర్తింపు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారంపై టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పందించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారం లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. పండగుల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని క్లారిటీ ఇచ్చింది. కానీ ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది.

ప్రధాన పండుగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణీకుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది.



టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోంది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదీ వరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. పండుగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లో చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఫ్లీట్ గార్డ్ ఆయిల్స్ వైడ్ రేంజ్ ఫిల్టర్లతో వాహనాలు ఎక్కువ కాలం మన్నిక

## - కంపెనీ ప్రతినిధులు రమేష్ మానే, సురేఖ మానే

తాండూరు, సెప్టెంబర్ 19 :





ఫ్లీట్ గార్డ్ ఆయిల్స్ వైడ్ రేంజ్ ఫిల్టర్లతో వాహనాలు ఎక్కువ కాలం మన్నిక పొందుతాయని కంపెనీ ప్రతినిధులు రమేష్ మానే, సురేఖ మానేలు తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం నూతన మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న హెచ్ ఏకె ఆటోమొబైల్ ప్రోప్రైటర్ ఎండి ఫహద్ ఖాన్ ఆధ్వర్యంలో ఫ్లీట్ గార్డ్ కంపెనీ యొక్క నూతన ఆయిల్ మన్నికపై లారీ యజమానులతో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంపెనీ ప్రతినిధులు రమేష్ మానే, సురేఖ మానే పాల్గొన్నారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు, యజమానులతో వారు మాట్లాడుతూ ఫ్లీట్ గార్డ్ కంపెనీ ఆధ్వర్యంలో తయారైన ఆయిల్స్ వైడ్ రేంజ్ ఫిల్టర్లతో వాహనాలు ఎక్కువ కాలం మన్నిక పొందుతాయని అన్నారు. మనికైనా డెఫ్ ఫిల్టర్లను ఉపయోగించడంతో వాహనాల వేగం తో పాటు ఎక్కువ కాలం మన్నిక పొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఏ కే ఆటోమొబైల్ ప్రోప్రైటర్ మొహమ్మద్ ఫహద్ ఖాన్, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ గని, ముస్తఫా ట్రాన్స్పోర్ట్ యజమాని ముస్తఫా పటేల్, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, వ్యాపారవేత్తలు షరీఫ్ ఖాన్, ఆదం ఖాన్, ఫైజల్ ఖాన్, వసీం, మెకానిక్ జాహిద్ మరియు లారీ డ్రైవర్లు, ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేటగిరీల వారిగా ఓటర్ల వివరాలను సెప్టెంబర్ 24 లోపు నివేదికలను సమర్పిస్తామని తెలిపిన

## - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం ఓటరు జాబితా కేటగిరీలపై చేపట్టాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తాసిల్దార్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ పలు సూచన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియపై, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, కేటగిరీల వారిగా చేపడుతున్న అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్ లకు వివరించారు. 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకొని 2025 వరకు నాలుగు కేటగిరీలుగా డేటాను పూర్తి చేసేందుకు పనులు చేపట్టడం జరిగిందని గడువులోగా పూర్తి సమాచారాన్ని కేటగిరీల వారిగా సమాచారాన్ని రూపొందించి 2026 ఎస్ఐఆర్ కు సమర్పిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మంగీలాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తాసిల్దార్ లు లక్ష్మీనారాయణ, రవీందర్ లు పాల్గొన్నారు.



# తాండూరులో ఆగని అక్రమ వ్యాపారాలు

## - పట్టణంలో నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

తాండూరు, సెప్టెంబర్ 19 :

తాండూరులో అక్రమ వ్యాపారాలు ఆగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పట్టంలోని ఎస్బిఐ బ్యాంకు సమీపంలోని మణికంఠ కిరణం షాపులో జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టి నకిలీ అల్లం ,వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని వీరన్నను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. హైదరాబాద్ ఆసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీం అనే వ్యక్తి దగ్గర నుంచి పేస్ట్ సప్లై జరుగుతుందని చెప్పడంతో ఇమ్రాన్ సలీం షాప్ లో తనిఖీ చేసిన పోలీసులు షాప్ లో భారీ ఎత్తున పేస్ట్ లభించిన్నట్లు పోలీసులు తెలిపారు. ఇమ్రాన్ సలీం, వీరన్న పై కేసు నమోదు చేసి 196 కిలోల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తో పాటు 60 కిలోల కాలం చెల్లిన అల్లం ముడి సరుకు స్వాధీనం వివరించారు. గతంలో తాండూరులో నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ జోరుగా సాగేది. ఒక సారి టి ఆర్ సి క్లబ్ సమీపంలో తయారీ కేంద్రాన్ని సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. గత ఏడాది తాండూరు పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ లో కారం పొడి దుకాణంలో నకిలీ అల్లం, వెల్లుల్లీ పేస్ట్ తయారు చేస్తూ టాస్క్ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. తిరిగి తాండూరు లో నకిలీ అల్లం, వెల్లుల్లీ తయారు జోరుగా సాగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ వ్యాపారాల పై అధికారులు దృష్టి సారించక పోవడంతో ఎవరి ఇష్టా రాజ్యాంగ వారు అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా అధికారులు తాండూరు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




# హిందీ భాష దినోత్సవం హిందీ సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

హిందీ సేవాసమితి వికారాబాద్ లో ఘనంగా జరుపుకున్న ఇందులో హిందీ భాషా సేవ చేసిన విశ్రాంతి హిందీ పండితులు కీర్తిశేషులు హిందీ పండితులు స్వర్గీయ దొడ్డే రావు జాదవ్ స్వాతంత్ర సమరయోధులు కుమార్తె గీత నందిని హిందీ పాఠశాల సహాయకులు విజయనిర్మల రఘునాథ్. యు గోపాల్ సంజీవ్ డాక్టర్ ఫారుక్ కే కృష్ణయ్య బాలయ్య బి కృష్ణ జిల్లా సమస్త హిందీ పండితులు హిందీ అభిమానులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుక దేవి విద్యాశాఖ పరిధిలో ఉన్నటువంటి విద్యార్థులను అంబేద్కర్ అబ్దుల్ కలాం మదర్ తెరిసా వివేకానందుని లాంటి భావి భారత పౌరులుగా తయారు చేయాలని సమాజం మనకు ఏమిచ్చింది కాకుండా గురువులు అనుకుంటే అన్ని సాధ్యమని పేర్కొన్నారు.



# ప్రైమ్ కార్డ్ 2.0 తో అనేక ఇబ్బందులు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ కార్డ్ 2.0 తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ అన్నారు. ఈ నూతన విధానంలో ఓటిపి ల వల్ల, డాక్యుమెంట్ సబ్మిట్ చేసిన తరువాత ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ ఓటీపీ విధానం వల్ల అనేక సైబర్ నేరాలు జరిగే అవకాశం వుంది . ఈ సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు కోరినా ఫలితం లేదు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 తేదీ నుంచీ పెన్ డౌన్ కార్యక్రమం చేస్తుండగా వారికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖకులు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం కూడా వారికి మద్దతు తెలుపుతూ పెన్ డౌన్ చేశారు. ఈ కార్యక్రమం లో చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్, గౌరవాధ్యక్షులు సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి చంద్రశేఖర్, సెక్రటరీ శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ రామారావు, శ్రీనివాసరావు నారాయణరావు, వార్డు మెంబెర్ సంతోష్ , కామిరెడ్డి నాయుడు, శ్యామ్ పాల్గొన్నారు




# గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలి

## - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 19 :

తలపై చెట్టు పడి గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు.

బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండగా విద్యార్థి సుశాంత్ పై చెట్టు కొమ్మ అకస్మాత్తుగా విరిగి తలపై పడి, తలకు గాయం కావడంతో హైదరాబాద్ లోని ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆస్పత్రికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం విద్యార్థి కుటుంబ సభ్యులకు అందించారు. సుశాంత్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.



# చీడికాడలో నేడు విద్యుత్ కు అంతరాయం

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

చీడికాడ మండలంలోని తురువోలు, జైతవరం 11 కెవి ఫీడర్ పరిధిలో ఆర్ డి ఎస్ ఎస్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరావు తెలిపారు. దీంతో తురువోలు, అర్జునగిరి,కొత్తపల్లి, పెదగోగాడ, వరాహపురం,వింటి పాలెం ,చుక్కపల్లి,చెట్టుపల్లి, బైలపూడి, జైతవరం, కోనాం,సిరిజాం, మంచాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందనీ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా కృష్ణయ్య ఎంపిక

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



పూడూరు, వికారాబాద్ జిల్లా :- మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ చన్గోముల్ లో హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న కంచె కృష్ణయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. గతంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండలం కౌకుంట్ల తో పాటు బోడుప్పల్ లోనూ కృష్ణయ్య ఉపాధ్యాయులుగా సేవలందించారు. ఎన్ సీసీ అధికారిగా సైతం విధులు నిర్వర్తించిన ఆయన విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాడునందిస్తూనే ఉన్నారు. కృష్ణయ్య చేసిన సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ తాజాగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడంతో ఆయన విద్యార్థులు, పూర్వవిద్యార్థులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఆర్ ఓ బి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ను సన్మానించిన మర్వాడీ ప్రదినిధులు

తాండూరు, సెప్టెంబర్ 19 :

ఆర్ ఓ బి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డిని మర్వాడీ సంఘంప్రదినిధులు సన్మానించారు. బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డికి ఇటీవల ఉత్తమ పారిశ్రామిక వేత్త అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం మర్వాడీ ప్రదినిధులు లక్ష్మి నారాయణ శ్వేతాబూబ్, దినేష్ మాన్సీ పర్తాని, అనిల్ సీమ సరడా, బ్రీజ్ మోహన్ నీతా బూబ్ లు సన్మానించారు.



## రావుల పెంట అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమం

### గర్భవతులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలి: సూపర్వైజర్ పరిమి రజిని

**నీలగిరివార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 19**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల వేములపల్లి మండలం రావులపెంట 3 %డ% 1 అంగన్వాడి కేంద్రం లో పోషణ మాసం లో భాగంగా ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ ఆదేశానుసారం, సూపర్వైజర్ పరిమి రజిని ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లులు గర్భవతులు ,బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని ప్రతి రోజు చిరుధాన్యాలు, పప్పు, దినుసులు, ఆకుకూరలు, పండ్లు ,పాలు ,మాంసం, చేపలు, గుడ్లు తీసుకోవాలని తల్లులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించి వారిని బరువు ఎత్తు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సూపర్వైజర్ పరిమి రజిని అంగన్వాడీ టీచర్లు శారద, వెంకటరమణ, ఆయాలు అనిత ,సక్కుబాయి, తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక, సర్వసభ్య సమావేశం శుక్రవారం దేవరకొండలోని బచ్పన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో జరిగింది .ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఎన్నికల అధికారిగా సముద్రాల ప్రభాకర్, వ్యవహరించగా అవోప దేవరకొండ యూనిట్ అధ్యక్షుడిగా గుద్దేటి జంగయ్య, కార్యదర్శిగా గోవిందు కొండయ్య, ఆర్థిక కార్యదర్శిగా కొండూరు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా దామెర మురళి, సముద్రాల శ్రీనయ్య, దామెర కుమారస్వామి, సంయుక్త కార్యదర్శులుగా రేపాల శ్రీనివాస్, యాదా ప్రవీణ్ , కే. పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులుగా బికుమాండ్ల లక్ష్మీనారాయణ, ఆలంపల్లి శ్రీనివాసులు, మిర్యాల అశోక్, కర్నాటి పురుషోత్తం, సముద్రాల వినోద్, మిరియాల చిన భరతయ్య, ఈ సందర్భంగా నూతన కమిటీ వారు అధ్యక్షులు గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ దేవరకొండ డివిజన్లో ఆవోప సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని తెలిపారు. తనకు ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## డ్రగ్స్, మత్తు పదార్ధాలకి విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 19:**

భారతదేశ ప్రధానమంత్రి గౌరవ మాన్యశ్రీ నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా "సేవా పక్వాడా" ఉత్సవాల్లో భాగంగా బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకి డ్రగ్స్,మత్తుపదార్ధాలు మరియు క్రమశిక్షణ అనే అంశాల మీద వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్,మత్తు పదార్ధాలకి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామజిక బాధ్యతభావం పెంపొందించిండమే ఈ పోటీల ప్రధాన ఉద్యేశ్యం, యువతలో వికసిత్ భారత్ భావనను మలుపుతిప్పేలా సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ కార్యక్రమాలు తొడ్పాడుతాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. మోహనరావ్,నాయకులు పొలగోని నాగరాజు, నాంపల్లి శంకర్, మరేపాకుల శివ, నాంపల్లి శివ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



## దేవరకొండ పురపాకలో ఫ్రైడే డ్రై డే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని పురపాలకలోని 20వ వార్డు గాంధీనగర్ నందు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇండ్లలోని టైర్లు, నీటి కులాయిలు మరియు పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉంచరాదని వాటి వాళ్ళ దోమలు ఏర్పడి జ్వారాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. మరియు పబ్లిక్ టాయిలెట్ లను పరిశీలించి నిర్వాహకులకు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సక్కు, మెప్మా టి. ఎం. సి. జగమంతు, వార్డు అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## వాటర్ ప్లాంట్ల యజమానులతో సమావేశం

### - నిబంధనలో అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పురపాలక సంఘం నందు పట్టణంలోని వాటర్ ప్లాంట్ల యజమానులతో శుక్రవారం కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం లో ప్లాంట్ల యజమానులు ప్రతి నెల క్వాలిటీ మానిటరింగ్ ల్యాబ్ ల ద్వారా నీటి నాణ్యత ను పరీక్షలు చేసి ప్రజలకు మంచినీటిని అందించాలని ప్లాంట్ల యజమానులకు ఆదేశించారు. అదేవిధంగా మునిసిపల్ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తెలియజేశారు. ఇట్టి సమావేశం లో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, తిన్నావా. టి పి ఓ శ్రీధర్, టి పి బి ఓ వర్షిక, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సక్కు, మునిసిపల్ జవాన్ లు శరత్, వెంకటయ్య, సురేష్ మరియు వాటర్ ప్లాంట్ల యజమానులు పాల్గొన్నారు.




## శ్రీ సంతోషిమాత దేవాలయంలో సెప్టెంబర్ నెల 22 నుండి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సెప్టెంబర్ నెల 22 సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం విజయదశమి వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. శుక్రవారం దేవాలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవముల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రోజుకొక రీతిలో అమ్మవారు కనకదుర్గమాతగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం నవరాత్రుల సందర్భంగా అలంకరణకు సహకరించిన భక్తులకు కుంకుమ పూజలతో పాటు ఉదయం సాయంత్రం చండీ హెూమం రుద్ర హెూమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 రోజులపాటు దేవాలయంలో కలశం ఏర్పాటు చేసి భవాని దీక్ష పూజలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అంతే కాకుండా బ్రాహ్మణ ముత్తయిదువకు ప్రతిరోజు సుహాసిని పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమం తో పాటు మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అమ్మవారి అలంకరణ రోజున ఉదయం చిన్నారులకు అక్షరాభ్యాసములు సాయంత్రం విద్యార్థిని విద్యార్థులకు విద్యాభివృద్ధికి సరస్వతి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అక్టోబర్ 2 విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శమీ పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, ముదిరెడ్డి లింగారెడ్డి, తోట లక్ష్మి నరసయ్య, కక్కిరేణి పద్మ,కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, కంచర్ల లీల, బచ్చు నీరజ, ముదిరెడ్డి ప్రభావతి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## గాంధీనగర్ సెక్టార్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం

### - లబ్ధిదారులకు పోషకార ప్రాముఖ్యతను వివరించిన : సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 19**

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ –17 నుండి అక్టోబర్–16" వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆదేశానుసారం ,గాంధీనగర్ సెక్టార్ ,పాపోసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాడు షెడ్యూల్ లో భాగంగా సెంటర్ పరిధిలోని లబ్ధిదారుల యొక్క తండ్రులు, సంరక్షకులతో ,అనుబంధ ఆహార తయారీ పై ,వంటకాల పోటీలు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా వివిధ రకాల పోహకాహార పదార్ధాలను ,చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం యొక్క లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో.. పోషకాహార ప్రతిజ్ఞ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్, టీచర్స్ అరుణ, ధనలక్ష్మి, హెల్పర్ లక్ష్మికాంతం, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు




## కొండమల్లేపల్లి లో ఘనంగా మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



స్థానిక కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరు ఎంపీపీ పదవి చేపట్టిన నాటినుండి మండలంలోని ప్రతి గ్రామాన్ని పర్యటిస్తూ అక్కడక్కడ వారు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులని ఎంపీపీ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించడం జరిగింది. అలాగే సొంత నిధులతో కొండమల్లేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ విద్యార్థులు చదువుకోవడానికి వసతులతో పాటు సాయంకాలం స్నాక్స్ లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారు. ఇట్టి జన్మదిన వేడుకల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారు పసునూరు యుగంధర్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, మాడుగుల యాదగిరి, గ్రామ మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ఫ్రీడం పార్క్ ల దుస్థితి, పట్టించుకోని అధికారులు

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా**

పది లక్షల రూపాయలు తో కోదాడ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేశారు.. వాటి నిర్వహణ కోసం పట్టించుకోని ఆర్టీసీ, మున్సిపల్ అధికారులు, కోదాడ మున్సిపాలిటీ, పరిధిలోని పట్టణ రోడ్లపై ఉన్న చెట్లలో నూటికి 90 గ్రామపంచాయతీ, ప్రజాహిత, డాక్టర్ రాఘవరావు మరియు ప్రజలు నాటి పెంచు కున్నవి మాత్రమే.ప్రభుత్వ స్థలాలలో ఉన్న స్థలం లో బస్టాండ్ ఆవరణలో రెండు వైపులా ప్రకృతి పార్కింగ్ లాగా ఏర్పాటు చేశారు కానీ ఎలాంటి ఉపయోగం లేదు.. మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ పేరుతో ఇచ్చిన నిధులతో 1,2,3,4, అడుగుల మొక్కల పేరుతో, పట్టణ పకృతి వనాల ఫెన్సింగ్, కాంపౌండ్ వాల్, గేట్లు, తాళాలు, ఆర్చీలు, ప్రారంభోత్సవ శిలా ఫలకాలు, బోర్ వెల్స్, పైపులు, మోటార్లు, కరెంట్ మీటర్లు, వాటర్ ట్యాంకులు, రోడ్ల పక్కన, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర రెండు వరుసలలో నాటిన మొక్కల రక్షణకు వేల రూపాయలు ఖర్చు చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట, గ్రీన్ హౌస్ లు ఏర్పాటు చేయుట కోట్ల మొక్కల పెంపకం మొదటగు పేర్లతోను, బస్ స్టాండ్, ఎమ్మార్వో ఆఫీస్ లలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం మరియు నిర్వహణ, పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటి, సంర క్షించుట పెంచిన చెట్ల కింద పబ్లిక్ కూర్చో వడానికి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయుట, గ్రామపంచాయతీ కట్టిన పబ్లిక్ టాయిలెట్స్ కి రంగులు వేసి స్వచ్ఛభారత్ లో ఏర్పాటు చేసినట్లు చెప్పుట, డివైడర్లకు రంగులు చేసి, పన్ను చెల్లింపు దారుల నిధుల దుర్వి నియోగం చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు గైకొనాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

## దేవరకొండ ఎస్ పి ఆర్ రెసిడెన్షియల్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎస్.పి.ఆర్ రెసిడెన్షియల్ హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు శుక్రవారం విద్యార్థినీలతో పాఠశాలలో సంబరాలు అంబరాన్నంటాయి . చిన్నారులు తీరక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సైతం బతుకమ్మ గీతాలతో ఆధ్యాంతం బతుకమ్మ ఆడి పాడి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చెన్నూరు లింగం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమైన బతుకమ్మను దసరాకు ముందు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమై సద్దల బతుకమ్మతో నవరాత్రులు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు . తెలంగాణ సంస్కృతిలను సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ చెన్నూరి లింగం, వాస శ్రవణ్, ఏ. శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చెన్నూరు పార్వతి ,మాధవి, ముబీన్, శివరామకృష్ణ, అష్రఫ్, పర్వీన్, శ్రీదేవి ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా జనరల్ ఆసుపత్రి వద్ద వారి ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు మొదలగు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు నెలల నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న 126 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రావడం లేదని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడం వల్ల ఇంటి కిరాయి కట్టలేక, పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక, కిరాణా సరుకులు కొనలేక అవస్థలు పడుతున్నామని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని నియమించాలని వారి సమస్యలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను పలుమాలు కలిసి వినతిపత్రం అందజేసినప్పటికీ కలెక్టర్ స్పందించకపోవడం సరికాదని అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన వేతనాలు విడుదల చేయాలని వారు తెలిపారు. ఆస్పత్రి సూపరింటెంట్ తో మాట్లాడి తక్షణమే ఉద్యోగుల జీతాలు తక్షణమే చెల్లించే విధంగా బాధ్యతలు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎండి పాషా, మహిళా నాయకురాలు హేమలత జేఏసీ నాయకులు రామారావు, నర్సిరెడ్డి, నాగయ్య, సాగర్, విజయ్, సాయి, రమాకాంత్, క్రాంతి, సతీష్, అనిల్, నవీన్, సందీప్, జానకి రాములు, భరత్, వీరేష్ ,మధు తదితరులు పాల్గొన్నారు

# చెక్కపల్లి గ్రామంలో భూవివాదం అక్రమ ప్రవేశం పై కేసు నమోదు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామ పరిధిలో భూవివాదం ఉద్రిక్తతకు దారితీసింది గ్రామానికి చెందిన కమటాల వేణు గీస శ్రీనివాస్ వద్ద భూమిని కొనుగోలు చేసినప్పటికీ రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఇంతకుముందే కేసు నమోదైంది అయితే ఇటీవల రెండు నెలల క్రితం గీస శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులను ఆ భూమిలోకి అక్రమంగా పంపించి గుర్తు తెలియని ట్రాక్టర్‌తో దున్నించినట్లు కమటాల వేణు ఫిర్యాదు చేశాడు ఈ మేరకు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ అంజయ్య తెలిపారు

# హలో బీసీ..చలో హన్మకొండ

- బీసీ ల రాజకీయ మేధోమదన సమావేశం..
- నీల నాగరాజు,సాప శివరాములు.
- బీసీ విద్యార్థి,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీసీ ల రాజకీయ మేథో మధన రాష్ట్ర సమావేశానికి కామారెడ్డి నుండి బయల్దేరిన జిల్లా నాయకులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, సాప శివరాములు మాట్లాడుతూ బీసీ లకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో నిరంతరం పోరాటాలు జరపాలని అన్నారు.బీసీ రిజర్వేషన్లను పెంచకుండ బీసీ లకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు దక్కకుండా చేస్తున్న కుట్రలను ఎండగడుతూ బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి నవంబర్ 9వ తేదీన భువనగిరి లో లక్షలాది మందితో బీసీ ల రాజకీయ యుద్ధభేరి మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు.బీసీ రిజర్వేషన్లను తమిళనాడు రాష్ట్ర తరహాలో పెంచడానికి 9వ షెడ్యూల్ లో కేంద్ర ప్రభుత్వం చేర్చాలి.కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.బీసీ రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్రపతి కి,అలాగే అసెంబ్లీలో చేసిన చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆమోదించాలన్నారు.దేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలి,లేదంటే బీజేపీ కి వ్యతిరేకంగా బీహార్ ఎన్నికలలో బీసీలంతా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు.బీసీల పోరాటాన్ని భువనగిరి సభ వేదికగా రాజకీయ పోరాటంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం గంగాధర్,బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షులు ఇందూరి సంజీవ్, గంగాధర్,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం

- పోలీస్ సిబ్బంది నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలి.
- ఇటీవల జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రతి పోలీస్ అధికారి చేసిన విధులను ప్రత్యేకంగా అభినధించినారు.
- ఉత్తమ పనితీరుకు రివార్డులు తప్పిదాలకు శాఖ పరమైన చర్యలు తప్పవు.
- జిల్లాలోని హెూంగార్డులకు రైన్ కోట్స్ మరియు వులెన్ జెర్సీలు అందజేసిన ఎస్పీ
- సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండులో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సాయుధ రిజర్వు పోలీస్ సిబ్బంది మరియు హెూంగార్డ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %-% ఇటీవల జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రతి పోలీస్ అధికారి చేసిన కృషిని గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా అభినందించినట్లు తెలిపారు. ప్రతి పోలీసు సిబ్బంది పనితీరు పైనే పోలీస్ శాఖ ప్రతిష్ట ఆధారపడుతుందని గుర్తు చేశారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వెంటనే రివార్డులు అందజేయబడతాయని, అలాగే తప్పులు జరిగితే తగిన శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విధులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కాకూడదని, అవసరమైతే సరైన కారణంతో మాత్రమే లీవ్ తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విధుల్లో గాని వ్యక్తిగత జీవితంలో గాని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయవచ్చునని తెలిపారు. మంచి నిబద్ధతతో విధులు నిర్వర్తించి, కామారెడ్డి జిల్లాలో పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని హెూంగార్డులకు రైన్ కోట్స్ మరియు వులెన్ జెర్సీలు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర చేతుల మీదుగా పంపిణీ చేయబడ్డాయి. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి.చైతన్య రెడ్డి, , యెల్లారెడ్డి డిఎస్పి ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, డిసిఆర్‌బి సిఐ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) సంతోష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఎంటిఓ) నవీన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హెూం గార్డ్స్) కృష్ణ , ఆర్ఎస్ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# ఎస్ఐ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ సర్పంచ్

**నాంపల్లి నీలగిరి వార్త 19:**

మండల నూతనఎస్సైకె.లింగారెడ్డిని శుక్రవారంమర్యాదపూర్వకంగాకలిసిశాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దామెర గ్రామ మాజీ సర్పంచ్లు దామెర యాదగిరి కోరే సత్తయ్య జోగుయాదయ్య మంగి సైదయ్య గ్యార కిరణ్ ఊరిపక్క స్వామి పూదరి అంజి తదితరులు పాల్గొన్నారు.




# చుక్కపల్లి ఉన్నత పాఠశాలలో హిందీ వారోత్సవాలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని చుక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హిందూ దివస్ కార్యక్రమాన్ని హిందీ ఉపాధ్యాయులు సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం బివి రమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కింతలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు . దీనిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారుచేసిన బోధనభ్యాస సామాగ్రి, అనేక రకాలు ప్రదర్శించారు. విద్యార్థుల చేసిన హిందీ సాంస్కృతి కార్యక్రమాలు ఆకర్షించాయి. విద్యార్థులకు హిందీ విభాగంలో అనేక అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో జాతీయ దినోత్సవాలు జరుపుకోవడం వల్ల పిల్లలలో సాంస్కృతిక అభిలాష పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం

- మండల ఏ. ఏ. ఎస్ సంఘం పిలుపు

**దేవరాపల్లి/ చీడికాడ. నీలగిరి వార్త ప్రతినిధి**

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగుదామని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక రైవాడ అతిధి గృహం లో శుక్రవారం మండల కమిటీ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం వలన కొన్ని ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మాలలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. డీఎస్సీ 2025లో ఎస్సీ యువకులు వందల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కోరారు. విద్యా, వైద్యం రెండు ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేదలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చేనెల నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు మండల కమిటీ తీర్మానించింది. ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు కార్లి సాయిసుందరరావు, పతివాడ నాగభూషణం, సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, మచ్చా వీర్రాజు, రొప్పల రాజు, బల్లంకి మధుసూధనరావు, తెరపల్లి శ్రీరామ్, పోటేల దేముళ్ళు పాల్గొన్నారు.



# రైతులందరికీ యూరియా సరిపడా అందాలి గట్టుపల్లి నర్సిరెడ్డి

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 19:**



గత కొంతకాలంగా యూరియా కొరతకు రైతులకు ఇబ్బంది కరంగా మారింది ఈ విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ గత నెల రోజుల క్రిందట మా ఆధ్వర్యంలో ఉన్నప్పుడు సొసైటీ లో డబ్బులు ఉన్నా లేకున్నా డబ్బులు వడ్డీకి తీసుకువచ్చి డీడీలు తీసి బయట నుండి యూరియా అందేలా చేశాం రైతులు ఇంతలా ఇబ్బంది పడలేదు మా పదవి కాలం ఆగస్టు 14న పూర్తయినందున ఇప్పుడు మేము రైతులకు ఎలాంటి సహాయం చేయలేకపోతున్నాం మా సమయ కాలం పొడిగించారు కానీ మాకు ఎలాంటి ఆర్డర్స్ రాలేదు ప్రభుత్వం కొన్ని సొసైటీలకుస్పెషల్ ఆఫీసర్స్ కి అప్పగించారు ఇప్పుడున్న ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎదుట ఉదయం నుండి రైతులు పడిగాపులు కాస్తూనే ఉన్నారు యూరియా కొరత మాత్రం తీయడం లేదు దయచేసి రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా రైతులందరికీ అందేలా చేరాలని ఆయన అన్నారు.

# చట్టానికి లోబడి జిపిఓ లు పనిచేయాలి జిపిఓస్ డివిజన్ స్థాయి శిక్షణ

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ దృష్టి భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో పాటు రైతులకు మెరుగైన సేవలందించడం కోసం జిపిఓ లను నియామకం చేసిందని దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి అన్నారు.

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం దేవరకొండ నందు నూతనముగా వచ్చిన జిపిఓస్ లకు రెవిన్యూ అంశములపై శిక్షణ కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు . ఈ సందర్భంగా నందు రాజస్వ మండలాధికారి రమణారెడ్డి , మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి జిపిఓలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ ఆంజనేయులు , డీఏవో కిరణ్మయి, డిండి తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్,నాయబ్ తహసీల్దార్ అయ్యుబ్ ఖాన్, హరీష్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది హాజరైనారు




# శాశ్వత కాజ్వే నిర్మించండి

**తాత్కాలిక కాజ్వేల వల్ల ఇక్కట్లు వరదలు వస్తే కొట్టుకుపోతాయి**

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



తాత్కాలిక కాజ్వే వల్ల ఉపయోగం లేదని శాశ్వత కాజ్వే నిర్మించాలని టిడిపి నేత భీమరాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బ పాలెం పంచాయితీ శివారు కట్టవాని అగ్రహారం విజయరామరాజుపేట మధ్యలో గల వంతెన ఇటీవల వర్షాలకు వరద నీరు అధికమై కుంగిపోయి శిథిలావస్థకు చేరిందని దీంతో రాకపోకలు నిలిచిపోయాయి అన్నారు. గతంలో 35 లక్షలతో ఈ వంతెన నిర్మించారని అయితే పిల్లర్లు లోతుగా వేయకుండా దిగునా కాంక్రీట్ దిమ్మ వేసి దానిపై పిల్లర్లు వేయడం వల్ల వంతెన కృంగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి అన్నారు. అయితే ఇటీవల అధికారులు 65 లక్షలు కేటాయిస్తున్నామని తాత్కాలిక కాజ్వే నిర్మిస్తామని తెలిపారు అన్నారు. వాస్తవంగా తాత్కాలిక కాజ్వే నిర్మిస్తే మరల వర్షాలు పడి వరదలు అధికమైతే కొట్టుకుపోతాయన్నారు. తాత్కాలిక కాజ్వేకు 65 లక్షలు కేటాయించే బదులు సుమారు కోటి రూపాయల కేటాయించి కోణం జలాసాయ దిగువున నిర్మించిన కాజ్వే ల నిర్మిస్తే నీరు అధికమైతే కాజ్వే పైనుండి పారుతుందని అయినప్పటికీ కాజువెక్కు నష్టం వాటిల్లదన్నారు. సిమెంట్ గొట్టాలు వేసి కాంక్రీట్ తో ఫీల్ చేసి శాశ్వతంగా ఉండే కాజ్వేలా నిర్మించి నట్లయితే అధికవ్యయం జరగకుండా నివారించడమే కాకుండా పూర్తిస్థాయిలో రాకపోకలకు అవకాశం కలుగుతుందన్నారు. నీరు తక్కువగా ఉన్నప్పుడు సిమెంట్ గొట్టాల నుండి పోతుందని, నీరు అధికమై ప్రవాహం అధికంగా వచ్చిన, కాజ్వేపైనుండి పారిన కాజ్వేకు నష్టం వాటిల్లదన్నారు. పూర్తిస్థాయి కాజ్వే నిర్మిస్తే భారీ వాహనాలు రాకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని దీంతో చిన్న వాహనాలు ద్విచక్ర వాహనాలు ఆటోలు రాకపోకలకు వీలు కలగడమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్న సుమారు 10 గ్రామాల ప్రజలకు రాకపోకల సమస్య తీరుతుంది అన్నారు. అధికారులు ఈ సమస్యపై పునరాలోచించి శాశ్వత కాజ్వే నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# చలో మెడికల్ కాలేజ్- ఆదోని ప్రజాల గళం

- వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఛలో ఆదోని మెడికల్ కాలేజీ కార్యక్రమం
- భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్
- సీఎం చంద్రబాబు కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు

**నీలాగిరి వార్త: సెప్టెంబర్ 19**

రాష్ట్ర వైస్సార్సీపీ యువజన విభాగ సెక్రెటరీ, యువ నేత బుసినే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలూరు నుండి భారీ బైక్ ర్యాలీ తో ఆదోని మెడికల్ కాలేజ్ నిరసన కార్యక్రమం విజయవంతంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీలి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆదోనిలో బైచికేరిమరియు ఆరెకల్ వద్ద నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజ్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగంల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంకు లిరాష్ట్ర యువజన విభాగం సెక్రెటరీ, యువనేత బుసినే చంద్రశేఖర్ మాట్లాడుతూ..... వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదల విద్యార్థులకు మంచి జరిగే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించారు.కూటమి ప్రభుత్వము వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉండే మెడికల్ కాలేజీలకు PPP విధానాన్ని తెచ్చారు, PPP విధానం ద్వారా నిరుపేద విద్యార్థులకు మంచి జరగాదు అని తెలిసి ఈరోజు మెడికల్ కాలేజ్ దగ్గర నిరసన కార్యక్రమం చేస్తున్నామని అన్నారు..... PPP విధానం కూటమి నాయకుల బినాములకు మేలు జరుగుతుందే తప్ప పేదలకు న్యాయం జరగదు.... ప్రజలకు మేలు చేసింది మాత్రం మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తప్ప ఇంకెవరు చేయలేదు PPP విధానాన్ని రద్దు చేసేంతవరకు మేము పోరాడుతూనే ఉంటాం అని తెలిపారు .. రాష్ట్ర యువజన విభాగం సెక్రెటరీ, యువనేత బుసినే చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ SV విజయ మనోహరి గారు, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ బుట్టా ప్రతుల్ కర్నూల్ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు శివారెడ్డి కర్నూల్ జిల్లా స్టూడెంట్ అధ్యక్షుడు ప్రశాంత్ ,వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, BVR అభిమానులు పాల్గొన్నారు.

# వారం రోజులలో పి ఎం ఏ వై జి సర్వే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## పి ఎం జి ఏ వై సర్వేపై సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 19:**



జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్, ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వేలో భాగంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామాలలో ఇప్పటి వరకు 69 శాతం (30,434) మేరకు సర్వే పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 13,663 ఇండ్ల సర్వే ప్రక్రియ మరో వారం రోజులలో 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతాయన్నారు. దీనితో మరిన్ని ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవచ్చన్నారు. గ్రామ పాలన అధికారులు విధులలో చేరిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పర్యవేక్షణ చేసి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు నూకల రాములు ఆకస్మిక మృతి

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 19.**

ముదిగొండ మండలంలోని మేడేపల్లి గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు నూకల రాములు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణం టిడిపి నాయకులను, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా నూకల రాములు అంకితభావంతో పనిచేశారని టిడిపి నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం ఖమ్మంలో గుండెపోటు రావడంతో ఆయన కుప్పకూలిపోయారు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.

ఈ విషయం తెలియగానే జిల్లా, మండల స్థాయి టిడిపి నాయకులు, ఇతర పార్టీల నాయకులు, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం నూకల రాములు స్వగ్రామమైన మేడేపల్లిలో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కనపర్తి వీరబాబు, మండల నాయకులు బొడ్డు రామారావు, గుర్రం సంగయ్య, మాలికృష్ణ, వడ్డం రవి, నాదెండ్ల వీరబాబు, వేల్పుల మంగయ్య, వసంతరావుతో పాటు గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# కేయూ బాలికల ఇంజినీరింగ్ కాలేజీలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న

## - వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయ యూనివర్సిటీ బాలికల ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు.

ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పువ్వులను పూజించే తెలంగాణ ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే ఉందన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మల ధైర్యసాహసాలు ఓరుగల్లు ప్రతీకలుగా నిలిచాయని గుర్తుచేశారు. విద్యార్థినులు అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడి చదవడం అవసరమని ఎంపీ ప్రోత్సహించారు. సోషల్ మీడియా వినియోగం, ఏఐ టెక్నాలజీల పట్ల బాలికలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

## డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి

## ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-19:**

జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి



సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గజల్: (త్రిశ్రగతి అంత్యప్రాసలు)

రచన: కట్టెకోల చిన నరసయ్య

చరవాణి: 9951260316



ఎగసిపడే ప్రతి అల ఆ తీరాన్నే తాకుతోంది
నిద్రలోని ప్రతి స్వప్నం కంటిలోనె కరుగుతోంది
చెట్లన్నీ ఆకు రాల్చి మంచుతో కప్పుకున్నవి
కురుస్తున్న వాన చినుకు మేఘాన్నే చేరుతోంది
పండిపోయి ఎండిపోయి రాలిపోయె ధరణిలోకి
మొలకెత్తిన విత్తనమే మొక్కగానె ఎదుగుతోంది
పిచ్చుకలే కట్టుకున్న గూడునైన చూసావా
కంటి పాప మాదిరిగ ఇంటిచూరికి గోచరిస్తోంది
అవినీతిని ఇంకెందుకు భరించాలి కట్టెకోల
దోపిడీని తరిమేసే యువ రక్తం ఉడుకుతోంది

# బీఆర్ఎస్ నాయకుడు ఇంటూరి శేఖర్‌కు పరామర్శ

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 19.**

కూసుమంచి మండల బీఆర్ఎస్ నాయకుడు ఇంటూరి శేఖర్‌ను ముదిగొండ మండల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మధ్యాహ్నం పరామర్శించారు. ఇటీవల ఆయన తల్లి ఇంటూరి భద్రమ్మ స్వగ్రామమైన గోపాలరావుపేటలో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ముదిగొండ మండల నాయకులు శేఖర్ ఇంటికి వెళ్లి, భద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్‌తో పాటు బంక మల్లయ్య, చెరుకుపల్లి బిక్షం, కొత్తపల్లి నాగార్జున, షేక్ లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# చండీగఢ్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



చండీగఢ్ లోని సి.ఎస్.ఐ.ఆర్, సి.ఎస్.ఐ.ఓ పరిశోధన, రూపకల్పన జాతీయ ప్రయోగశాలలో సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో శాస్త్రవేత్తలు సాధించిన విజయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ప్రదర్శనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీతో కలిసి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతు శాస్త్రీయ పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన స్వదేశీ టెక్నాలజీలు జాతీయ ప్రగతికి, గ్రామీణ పరిశ్రమల ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. పరిశోధన, పారిశ్రామిక అమలు, పాలసీ రూపకల్పన మధ్య బలమైన అనుసంధానం ఉన్నప్పుడు మాత్రమే దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామీణ పరిశ్రమలు, సాధారణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే టెక్నాలజీల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. ప్రదర్శనలో ఆప్టికల్, ఎలక్ట్రో-మెకానికల్ సిస్టమ్స్, హెల్త్‌కేర్ టెక్నాలజీస్, పర్యావరణ పరిశీలన పరికరాలు, స్మార్ట్ సెన్సార్స్, ఆటోమేషన్ వ్యవస్థలు వంటి 200కు పైగా ఆవిష్కరణలు ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. సి ఎస్ ఐ ఆర్ అధికారులు స్వదేశీ టెక్నాలజీ జాతీయ భద్రతను బలోపేతం చేయడంతో పాటు నూతన వ్యాపారావకాశాలు, నైపుణ్యాల పెంపు, ఉపాధి సృష్టి సాధ్యమవుతుందని వివరించారు.

# ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు

## ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-19:**



సెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యూ.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు. ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సి సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి., బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు, అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్, పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా, ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు ఏర్పాట్లను త్వరగా సిద్ధం చేయాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ , జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హనుమకొండలోని చారిత్రక దేవాలయమైన వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు, సౌండ్ సిస్టం, తాగునీరు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె!

**డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు.**

**20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి సురేఖ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



స్టేట్ ఎండోమెంటు శాఖ పరిధిలోని పలువురికి డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇప్పించినందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకి బాధిత కుటుంబీకులు ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు. సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె అంటూ భావోద్వేగ వచనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు డెత్ గ్రాట్యూటీని శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. అయితే, డెత్ గ్రాట్యూటీ ఇచ్చినందుకు దేవాదాయ శాఖ మంత్రి సురేఖకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం తన పేషీలో 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు స్వయంగా ఇచ్చారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆరుగురు ఎండోమెంటు ఉద్యోగుల కుటుంబాలకు, రీటైర్ అయిన ఉద్యోగులకు, ఉపనయనం బెనిఫిట్స్, ఎడ్యుకేషన్ లోన్ సంబంధిత సాయాలను అందజేశారు. అయితే, ఈ గ్రాట్యూటీ ప్రక్రియను వేగవంతం చేసి, తమకు గ్రాట్యూటీ ఫండ్ త్వరితగతిన వచ్చేందుకు సాయం చేసిన మంత్రి సురేఖకు బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఎండోమెంటు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాగోగులను మంత్రి సురేఖ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మంత్రితో తమ సమస్యలు చెప్పుకుంటూ వాపోయారు. డ్యూటీలో తమ భర్త చనిపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని మంత్రి దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. అయితే, ఆర్థిక ఇబ్బంది ఉన్న మహిళలకు అండగా నిలిచేందుకు ఏదైనా మార్గాలను అన్వేషించి, తగు న్యాయం చేయాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను ఆదేశించారు. మన దేవాదాయ శాఖ కోసం సేవలు అందిస్తున్న క్రమంలో మరణించిన వారి కుటుంబాలకు కేవలం గ్రాట్యూటీ ఇచ్చి సరిపెట్టొద్దని, ఎక్కడ... ఏ విధంగా సాధ్యమైనా మన బాధ్యతగా సాయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. మంత్రి సురేఖ స్పందనకు బాధిత మహిళలు కన్నీరు పెడుతూ భావోద్వేగానికి గురయ్యారు. వారిని మంత్రి సురేఖ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వెంకటేశ్, రామకృష్ణరావు, పీఎస్ సోమరాజు, ఓఎస్డీ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి సురేఖ గ్రాట్యూటీ కింద అందజేసిన గ్రాంటు వివరాలు**

డెత్‌గ్రాట్యూటీ రూ. 8 లక్షలు డెత్ ఎక్స్ గ్రేషియా రూ. 50 వేలు అంత్యక్రియల ఖర్చు రూ. 30 వేలు ఉద్యోగ సమయంలో అంగ వైకల్యం రూ. 2 లక్షలు వైద్య ఖర్చుల చెల్లింపు రూ. 2 లక్షలు విద్యా సదుపాయం రూ. 2 లక్షలు ఉపనయన గ్రాంటు రూ. 50 వేలు.

## భారతదేశ అభివృద్ధి ప్రధాత ప్రధాని నరేంద్ర మోదీ బయోపిక్ ను బీజేపీ శ్రేణులతో కలిసి విక్షించిన జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్ రోడ్ లో గల %బా%2 మాల్ లో బిజెపి జిల్లా నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవిత కథ బయోపిక్ మూవీని విక్షించారు.

ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారత దేశ సంస్కృతిని ప్రపంచ దేశాలు అనుసరించే విధంగా దేశాన్ని పరిపాలిస్తున్న మహనీయుకుడని కొనియాడారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశాంగా నిలపడానికి ఎంతో కృషి చేస్తున్న ఆ మహనీయుని బయోపిక్ చూడడం అదృష్టంగా భవిస్తున్నామని అన్నారు. మోదీ పాలన, అభివృద్ధి, సంక్షేమం రెండు కన్నులుగా ముందుకు తీసుకెలుతున్నాడు. అంతే కాదు. వారి జీవితం కూడ అంతే ఆదర్శం. ఒక్కరోజు కూడ సెలవు తీయనుకోకుండా 13 ఏళ్ళు సీఎంగా, గత 12 ఏళ్లుగా ప్రధానిగా దేశానికి సేవలనదిస్తున్నారు. కేవలం రోజుకు 4 గంటలు మాత్రమే నిద్రపోయి, మిగత సమయం మొత్తం దేశాసేవకు అంకిత భావంతో పని చేస్తున్న నిత్య శ్రామికుడు, కృషివలుడు మోదీ అని కొనియాడారు. వారి జీవితం నేటి తరానికి, రాబోవు తరానికి ఆదర్శంగా నిలవనున్నారు. మేకిన్ ఇండియా పేరుతో యువతలోని నైపుణ్యం బయటకు తీసి స్వయం ఉపాధి వైపు యువత నడిచేలాగా దారి చూపిన దర్శనికుడు అని పేర్కొన్నారు. దేశానికి ఎలాంటి విపత్తులు వచ్చిన మొక్కవోణీ ధైర్యం ముందుండి ఎదుర్కొని దేశ ప్రజలను కాపాడుతున్నారు. కరోనా కష్ట సమయంలో దేశ ప్రజలకు నిత్యవసర ధరలు తగ్గించి రేషన్ బియ్యం ఉచితంగా అందించారు. ప్రపంచ దేశాలు యుద్ధాలతో కొట్టుకొని చస్తున్న తరుణంలో శాంతి మార్గంలో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నాడు. వక్రబుద్ధి చూపించిన పాకిస్థాన్కు ఆపరేషన్ సింధూరితో గట్టి బుద్ధి చెప్పి ప్రపంచ దేశాలకు ఒక సందేశాన్ని ఇచ్చాడు. అమెరికా భారత వస్తువుల పై వేస్తున్న పన్ను సేవలను వాణిజ్య ఒప్పందాలకు కట్టుబడి అంతే ధైర్యంగా ఎదుర్కొని బుద్ధి చెప్పి తగ్గించిన ఘనత మోడీది అన్నారు. ప్రస్తుతం జీఎస్టీ ని తగ్గించి పేద బడుగు బలహీన వర్గాలకు పేదల పెన్నిధిగా మోడీ మారారని గంట రవికుమార్ అన్నారు. ఈ మోడీ బయోపిక్ వరంగల్ లోని %బా%2మాల్ లో ఈరోజు నుండి 24వ తేదీ వరకు ఉచితంగా ప్రదర్శించబడుతుందని మోడీ అభిమానులు యువత బిజెపి శ్రేణులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## ప్రణాళికబద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లు డీఈవోలు, ఈఆర్ ఓ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీసి లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో సరిపోల్చు కోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఈఆర్ ఓ లు, ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు సత్య పాల్ రెడ్డి, ఉమారాణి , తహసిల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, రవిచంద్ర రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి రంజిత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ కి బిజినెస్ ఎక్సలెంట్ అవార్డు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్వయం శక్తితో ఎదిగి తను ఎదగటమే కాదు సామాజిక బాధ్యతగా సమాజం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న మానవతావాది, స్ఫూర్తి ప్రదాత వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ కి రాజ్ న్యూస్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది వరంగల్ కు చెందిన గంట రవికుమార్ స్వయం శక్తితో, కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఎందరో యువతకి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించి వారికి స్వయం ఉపాధి పొందే లాగా ఉద్యోగాలు పొందే లాగా వారిని ప్రయోజకులగా తీర్చిదిద్దారు మెరుగైన నాణ్యమైన విద్య అందించాలని గోల్డెన్ ఓక్ పాఠశాలలను స్థాపించి ఎందరో విద్యార్థులను మేటి బావి భారత పౌరులుగా ఉన్నత విలువలతో తీర్చిదిద్దుతున్నారు నిర్మాణరంగంలో కూడా విలువలు విశ్వసనీయతకు కట్టుబడి తనకంటూ ఒక మంచి గుర్తింపు పొందారు..

సొంతింటి కల చల్లగా కాకుండా నాణ్యత, నమ్మకం కు బ్రాండ్ ఆయన నిర్మిస్తున్న నిర్మాణాలు. తను ఎదగటమే కాదు తనతో పాటు తన చుట్టూ ఉన్న సమాజం కోసం నిత్యం తపించే ఒక గొప్ప మనసున్న వ్యక్తి గంట రవి పలు రంగాలలో సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొంది ..ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన గంట రవికుమార్ సేవలకు గాను తెలుగు రాష్ట్రాల్లోని ప్రజాదరణ కలిగిన రాజ్ న్యూస్ తెలుగు బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుతో ఘనంగా సత్కరించింది..




## భవిష్యత్ అవసరాల కోసం ఎస్ పి వి నీ కొనసాగించండి

**స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్ నగరం నుండి వర్చువల్ గా పాల్గొన్న కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



భవిష్యత్ అవసరాల కోసం ఎస్ పి వి నీ కొనసాగించాలని స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్ రాజీవ్ శర్మ అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో న్యూ ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ప్రాజెక్ట్ లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి గడువును డిసెంబర్ వరకు పొడిగించిన నేపథ్యంలో ఇప్పటివరకు స్మార్ట్ సిటీ లో భాగం గా నగరం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల స్టేటస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వాటిని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఆయా పనుల ప్రోగ్రెస్ ను కమిషనర్ వివరించారు.

అనంతరం మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఎస్ సి సి ఎల్ లో భాగం గా కొనసాగుతున్న ఎస్ పి వి (స్పెషల్ పర్పస్ వెహికల్)ను భవిష్యత్ అవసరాల కోసం కొనసాగించాలని కమిషనర్ కు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం ఏరీక్షన్ టిపిఏ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఇంటిగ్రో హాస్పిటల్ హైదరాబాదు, ప్రమోద హాస్పిటల్, హన్మకొండ సౌజన్యంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ఫ్ వరంగల్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరికి వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధిగా హాజరై క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అందరు ఈ క్యాంపును సద్వినియోగ పరుచుకొని ఆరోగ్య నియమాలను పాటిస్తూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్త గా చూసుకోవాలని, ఆరోగ్యవంతమైన జీవితాని గడపాలని అప్పుడే సిబ్బంది అందరు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి క్రమంలో సిబ్బంది ముఖ్యపాత్ర వహిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్డియాలజీ, యురాలజి, వస్కులర్ సర్జరీ జనరల్ మెడిసిన్, ఈసిజి, ఆర్బిఎస్, బిపి, 2డి ఇకో వంటి పరిక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రామిరెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వివిధ హాస్పటల్ కు చెందిన డాక్టర్లు సందీప్, లిల్లీ, విష్ణు వర్ధన్ పవన్ సెర్చ్ సిబ్బంది, డిపీఎంలు, ఏపీ ఎంలు, సిసి లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా 250 మందికి ఉద్యోగ అవకాశాలు!

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేలను నిర్వహించారు. ఈ జాబ్ మేళలో 16 విభాగాల నుండి వివిధ కంపెనీలలో డిగ్రీ, బీటెక్, ఫార్మసీ విద్యార్హతలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఉద్యోగమేల ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన కళాశాల అని పివి నరసింహారావు ఈ కళాశాల విద్యార్థి అని ఆమె అన్నారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు మన వద్దకే వస్తున్నాయని కళాశాలలో ప్రతి నెలజాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఇప్పటివరకు చాలామంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు దొరికినాయని, ఇకముందు కూడా వివిధ కంపెనీలతో ఎం ఓ యు కుదుర్చుకొని కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే దిశగా తగు చర్యలు చేపడతామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో నిర్మాణ్ సమస్త సీఈవో సందీప్ మాట్లాడుతూ 16 కంపెనీల నుండి ప్రతినిధులు ఇక్కడికి వచ్చారని వారికి అవసరమైన మేరకు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ఈ మెగా ఉద్యోగ మేళ లో కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని మూడు రోజులపాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చామని దీని ద్వారా ఇంటర్వ్యూ చేసే విధానాన్ని నేర్పించామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలతో ఎం ఓ యు కుదుర్చుకొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, డాక్టర్. వరలక్ష్మి, డాక్టర్. పి. సరిత, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఏ సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం %మీాజ% తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన తీన్మార్ మల్లన్నకు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, జారతి వెంకటేశ్వర్లు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. శ్రీ భద్రకాళీ దేవీశరన్నవరాత్ర మహోత్సవాలకు విచ్చేయవలసినదిగా తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ని హైదరాబాదు తమ నివాసంలో దేవాలయ చైర్మన్ డాఎ‌ఎ ది. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ అనంతుల శ్రీనివాస్, శ్రీ మూగ శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు దేవాలయ సిబ్బంది ఆహ్వాన పత్రికను అందజేసి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



# కార్యకర్తలే పార్టీకి బలం బలగం బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగానే ఉంది

## ఇంటర్ లో ఉత్తీర్ణత మరింత పెరగాలి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలి

యూ డైస్ ఎఫ్ఆర్ఎస్ పూర్తి చేయాలి

రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన

భోజనం పెట్టాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇంటర్ విద్య పై జిల్లాలోని ప్రభుత్వ గురుకుల సంక్షేమ ఇతర కళాశాలలపై సమీక్ష సమావేశం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత మరింత పెరగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు ఇంటర్మీడియట్ విద్య రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం వివిధ అంశాలపై జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ సోషల్ బీసీ ట్రైబల్ మైనార్టీ సంక్షేమ కళాశాలలు టీజీ రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ కేజీబీవీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ముందుగా జిల్లాలో ఎన్ని ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి? ఎందరు విద్యార్థులు చదువుతున్నారో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారిని అడిగారు ఇందులో ఇంటర్మీడియట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దమ్మున్న నాయకుడు మన కేసీఆర్

గుర్తులు ఎవరు చేరపలేరు

కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాది

కోనరావుపేట మండల విస్తృత స్థాయి

సమావేశంలో

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి

చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కెసిఆర్ సారథ్యంలో పటిష్టంగా ఉందనీ కార్యకర్తలే పార్టీకి బలం బలగమని దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తులు ఎవరు చెరపలేరని, కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదితో ప్రభుత్వం ఏర్పాటు చేసి 22 నెలల్లో ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకత ను ఎదుర్కొంటుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు శుక్రవారం కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మండల స్థాయి విస్తృత సమావేశాన్ని వారు ఏర్పాటు చేసి కార్యకర్తలతో మాట్లాడారు ముందుగా మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తల తో మాట్లాడించారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ నుండి వెళ్లినవారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో పెద్ద పదవులు అనుభవించి ఇప్పుడు పదవి వ్యామోహంపై పార్టీ నుండి వెళ్లారని ఒక్కరో ఇద్దరూ పార్టీ మారినంత మాత్రాన మాకు జరిగే నష్టం ఏం లేదన్నారు ఇంకా మా పార్టీలో గులాబీ సైనికులు ఉన్నారని స్థానిక సంస్థలు పెట్టడానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని కేవలం ఫోటోలకు ఫోజులకు పరిమితమే అవుతుందని ప్రజా పాలన అంటే ప్రజలకు అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. ప్రెస్ మీట్ లో అడిగిన ప్రశ్నలకే మలకపేట రిజర్వాయర్ కు నీళ్లు వదిలారని మూలవాగు రెండో వంతెన పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఫ్లెక్సీ లలో ప్రతి మండలంలో ఆయా గ్రామాల్లో పెట్టిస్తే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు మా పార్టీ కార్యకర్తలపై అనవసరపు కేసులు పెడుతున్నారన్నారు. విప్ ఆది శ్రీనివాస్ సొంత గ్రామమైన రుద్రంగిలో యూరియా కొరత ఉందని అడిగితే వెంటనే అక్కడికి యూరియా బస్తాలు పంపించారనీ ఇది మీ ప్రజా పాలన ఒకరు చెబితే తప్ప మీకు పాలన అంటే ఏంటో తెలియడం లేదు. మీ ముఖ్యమంత్రికి హైడ్రా లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వడం తెలియదు బాధితులు నేరుగా సోషల్ మీడియాలో ప్రభుత్వం గురించి వారి పాలన పోస్టులు పెడుతున్నారు




ఇది మీరు చేస్తున్న పాలన అని మేము గుర్తు చేస్తున్నామన్నారు. ఒకవైపు బండి సంజయ్ ని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది మోడీ ప్రభుత్వం 10 ఏళ్లలో యూరియా కొరత లేదని ఒకసారి అంటాడు మళ్ళీ కొత్తగా కేంద్రం నుండి యూరియా కొరత ఉందని అంటున్నారు పొంతన లేని సమాధానాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి పాలన చేస్తున్నారన్నారు. ఏది ఏమైనా మా పార్టీ మాత్రం కెసిఆర్ సారథ్యంలో ఎంతో పటిష్టంగా ఉంది మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి గా తెలంగాణ ప్రజలకు పాలన అందించి అభివృద్ధి పదంలో తీసుకువెళ్తారని కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడారు ఇచ్చట కోనరావుపేట మండలం ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగడ్డ అనుపురం లో పోషణ మాసం వేడుకలు ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



పోషణ మాసంలో భాగంగా మరిగడ్డ ఒకటవ మరియు వేములవాడ అర్బన్ అనుపురం మొదటి మరియు రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది కార్యక్రమం గ్రామములోని రెండు సంవత్సరాల లోపు పిల్లల యొక్క తండ్రులకు మరియు పౌష్టికాహారం పైన వంటల చేపించి వారిచే పౌష్టికాహార తయారు చేపించి వారి పిల్లలకు మెరుగైన ఆరోగ్యం పొందే విధంగా సూచనలు ఇవ్వడం జరిగింది ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ మొదటి 1000 రోజులు బిడ్డ యొక్క పెరుగుదల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని సూచించారు పోషకాహార లోపంతో ఏ బిడ్డ కూడా బాధ పడకూడదు అనే ముఖ్య ఉద్దేశం తోటి ఈ యొక్క పోషణ మాసం ప్రతి గ్రామంలో ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో తండ్రులు మంచి పౌష్టికాహారం తయారు చేసి పిల్లలకు తినిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనుపురం అంగన్వాడీ టీచర్లు విమల ఉజ్వల మర్రిగడ్డ టీచర్ విజయలక్ష్మి ఆయా రజిత మరియు తల్లులు తండ్రులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా స్వచ్ఛ భారత్ వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ప్రైమరీ స్కూల్ వద్ద పరిసరాలను శుభ్రపరిచారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారత ప్రధాని పుట్టినరోజు గాంధీ అడుగుజాడల్లో జరుపుకోవాలనే పిలుపునిచ్చారు అందులో భాగంగానే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టామని ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి దేశాన్ని నడిపించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో కోలా కృష్ణస్వామి రేగుల మల్లికార్జున్ పిన్నింటి హన్మండ్లు బిల్లా కృష్ణ గుడిసె మనోజ్ కుమార్ కొన్నాల రఘుపతి దాసరపు నాగరాజు రేగుల రాజ్‌కుమార్ మల్లేశం యాదవ్ నేరెళ్ల సాయి రేగుల శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇన్చార్జి కర్ర శ్రీహరి కి పూలు వేసి నివాళులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇన్చార్జి గా చేసిన కర్ర శ్రీహరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగ్రామం బెజ్జంకి మండలం శనిగరంలో వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కార్పొరేటర్ సతీష్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మోదీ బర్త్‌డే ఫ్లెక్సీ చింపివేత.. పోలీసులకు బిజెపి పట్టణశాఖ ఫిర్యాదు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు కోరుట్ల బస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బ్లేడ్‌తో ఉద్దేశపూర్వకంగా చింపివేయడంతో బిజెపి కార్యకర్తల్లో ఆగ్రహం వ్యక్తమైంది ఈ ఘటనపై పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగుజాడల్లో శాంతియుతంగా పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తున్న తరుణంలో చేతకాని వెధవలు రాజకీయంగా ఎదుర్కోలేక చిల్లర పనులకు పాల్పడుతున్నారనీ మీ ఆగడాలను ప్రజలు గ్రహిస్తున్నారని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే తీవ్రంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు ఫిర్యాదులో పిన్నింటి హనుమాన్లు బిల్లా కృష్ణ గుడిసె మనోజ్ రేగుల రాజు నేరెళ్ల సాయి కీసర యశ్వంత్ కోలా మారుతి తదితరులు పాల్గొన్నారు.




## దసరా నవరాత్రుల సందర్భంగా వివిధ ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఆలయ ఈఓ ఎల్ రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దసరా నవరాత్రులు మరియు బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ధర్మగుండం శుద్ధి చేయడం ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించడం,%శ్రీ% స్వామివారి బంగారు-వెండి సేవ వాహనాలను శుభ్రపరచడం వంటి ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు భక్తులు ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్ రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. శ్రీ దేవి నవరాత్రోత్సవాలు 22.09.2025 సోమవారం నుండి 02.10.2025 గురువారం వరకు (11) రోజులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా నిర్వహించబడునని మరియు 01.10.2025 (మహర్నవమి): తెప్పోత్సవం,
02.10.2025 (విజయ దశమి): అంబారి సేవ, శమీ పూజలు ఉన్నందున, ఈ రెండు రోజుల్లో పెద్ద సేవ టికెట్లు కూడా నిలిపివేయబడతాయని, భక్తులు గమనించగలరని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

**నవరాత్రుల సందర్భంగా రోజు వారీగా అమ్మవారి**

**అలంకారముల వివరములు (2025)**

22-09-2025: శైలపుత్రీ దేవి అలంకారం 23-09-2025: బ్రహ్మచారిణి అలంకారం 24-09-2025: చంద్రఘంటా దేవి అలంకారం 25-09-2025: కూష్మాండ దేవి అలంకారం 26-09-2025: కూష్మాండ దేవి అలంకారం 27-09-2025: స్కందమాత అలంకారం 28-09-2025: కాత్యాయినీ దేవి అలంకారం 29-09-2025: కాళరాత్రి దేవి అలంకారం 30-09-2025: మహాగౌరీ దేవి అలంకారం (దుర్గాష్టమి) 01-10-2025: సిద్ధిదాత్రి దేవి అలంకారం (మహర్నవమి) 02-10-2025: శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం పాలవెల్లిలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారము (విజయదశమి)


E.O.Office : 236040
Temple : 236550
E.O.Resi : 236043
Fax : 236540
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము
వేములవాడ - 505 302, రాజన్న సిరిసిల్ల జిల్లా - తెలంగాణ రాష్ట్రం.





## హంసిని ధార్మిక లిటిల్ జీనియస్ పాఠశాలల్లో పూల పండుగ వేడుకలు

ముందస్తు బతుకమ్మ సంబరాల్లో మునిగి తేలిన విద్యార్థులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హంసిణి ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి స్కూల్ ఆవరణలో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పేర్చారు అనంతరం విద్యార్థులంతా కలిసి దాండియా ఆటలు ఆడుతూ బతుకమ్మ పాటలకు కోలాటాలు ఆడుతూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలను జరుపుకున్నారు అలాగే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులు చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్ నరాల సంతోష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏఎస్పి కి ఫిర్యాదు చేసిన బీసీ నాయకులు బీసీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాబట్టి అవమానించాడని నిరసన

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని నిరసనలు కొనసాగుతున్నాయి. వేములవాడ పట్టణంలో బీసీ సంఘాల అధ్వర్యంలో కలెక్టర్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు హాజరైన అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి కి బీసీ సంఘాలు పిర్యాదు చేశారు. బీసీ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కాబట్టి అవమానించాడని ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడి కి ప్రోటోకాల్ పాటించక పోవడం పై తన ఉద్దేశ్యం ఏంటో చెప్పాలని అన్నారు ఉన్నత స్థాయిలో ఉండి కూడా బాధ్యతా రహితంగా కలెక్టర్ వ్యవహరించాడన్నారు ప్రభుత్వం వెంటనే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఇవ్వాళ అగ్రకుల ఆదిపత్యం అనేది బీసీ ఎమ్మెల్యే పై చూపించారని ఫైర్ అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులూ పోలాస నరేందర్ బొజ్జ కనకయ్య నేరెళ్ల తిరుమల్ గౌడ్ ఇప్పపూల అజయ్ సాగరం వెంకటస్వామి ఫీర్ మహ్మద్ సంద్రగిరి శ్రీనివాస్ చిలుక రమేష్ తదితరులు ఉన్నారు



# జనసందోహంతో హోరెత్తిన "చలో మెడికల్ కాలేజ్" నిరశన..!

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్ కరణ చేస్తే ఊరుకోం..!
## విధ్య వైద్యం కోసం పెద్ద పీట వేసింది జగనన్న..!
## పచ్చ పార్టీలు విషప్రచారాలు మానుకోవాలి...!

అల్లూరి జిల్లా నీలగిరి వార్త బ్యూరో

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ కరణ చేస్తే ఊరుకోమని,విధ్య వైద్యం కోసం పెద్ద పీట వేసింది జగనన్ననేని,పచ్చ పార్టీలు విషప్రచారాలు మానుకోవాలని,వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలపెట్టిన చలో మెడికల్ కాలేజ్ నిరశన కార్యక్రమం శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ లో అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు మేరకు "యువజన విద్యార్థి" విభాగాల ఆధ్వర్యంలో పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మెడికల్ కాలేజ్ వద్ద పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పాల్గొని నిరశన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా గిరిజన ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలి గిరిజన ప్రాంత ప్రజలకు మేలు చేయాలి అని ఒక మంచి మనసుతో పాడేరు నడిబొడ్డున 35 ఎకరాల్లో 500 కోట్లతో శరవేగంగా నిర్మించి అడ్మిషన్ లు ప్రారంభించి 70 శాతం పనులు పూర్తి చేస్తే.ఈరోజు చంద్రబాబు నాయుడు వారి కూటమి నాయకులు మెడికల్ కాలేజీలు కట్టించింది మేమే అని చెప్పుకోవడం చాలా హాస్యస్పదంగా ఉందని అన్నారు.రాష్ట్రంలో నిర్మించిన 17 మెడికల్ కాలేజీలు చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ చేస్తున్నాం అంటున్నారు అదే జరిగితే పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన ప్రాంత ప్రజలు ఈ ప్రైవేటీకరనాన్నీ అడ్డుకుంటామని హెచ్చరించారు.మీకు చేతనైతే మెడికల్ కాలేజీలు నిర్మించండి అంతేకాని విషప్రచారాలు మానుకోవాలన్నారు వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జగనన్న ప్రభుత్వ హయాంలో పాడేరు లో నిర్మించిన మెడికల్ కాలేజ్



వాస్తవాలు కూటమి నాయకులకు సవాల్ చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజు , అరకు ఎంపి గుమ్మ తనూజ రాణి , ఉమ్మడి విశాఖ జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర , మాజీ ఎంపి గొడ్డేటి మాధవి , మాజీ పాడేరు శాసన సభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాజీ అరకువాలీ శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ , విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కె.కె. రాజు , విశాఖ ఈస్ట్ సమన్వయకర్త మొల్లి అప్పారావు మాజీ శాసనసభ్యులు యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం రెడ్డి అదీప్ రాజు , గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి , క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ,మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ మాజీ జీసీసీ చైర్మన్ శోభా రాణి , అల్లూరి విశాఖ జిల్లాల యువజన మరియు విద్యార్థి విభాగాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, మండల పార్టీ నాయకులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని గోవాడ జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్లో 440 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, 40 మంది విద్యార్థులు వివిధ కంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వైద్యులు గుర్తించారు. వీరిలో 30మంది విద్యార్థులకు త్వరలో ఉచితంగా కళ్లద్దాలు అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎం. పీవీ శేషుబాబు, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రైమ్ కార్డు విధానం నిలిపివేయాలి - ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ కార్డ్ 2.0తో అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నామని చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ అన్నారు. ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం పిలుపుమేరకు చోడవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శుక్రవారం స్థానిక దస్తావేజులేఖర్ల సంఘం పెన్ డౌన్ చేపట్టి నిరసనలు తెలిపారు. ఈ ఈ సందర్భంగా చోడవరం తాలూకా సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ మాట్లాడుతూ నూతన విధానంలో ఓటీపీ ల వల్ల, డాక్యుమెంట్ సబ్మిట్ చేసిన తరువాత ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వలన తరచూ పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ ఓటీపీ విధానం వల్ల అనేక సైబర్ నేరాలు జరిగే అవకాశం వుందని, వినియోగదారులు భయపడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 తేదీ నుండి పెన్ డౌన్ కార్యక్రమం చేస్తుండగా ... వారికి మద్దతుగా ఏ.పి. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్, గౌరవాధ్యక్షులు సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి చంద్రశేఖర్, సెక్రటరీ శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ రామారావు, శ్రీనివాసరావు నారాయణరావు, వార్డు మెంబెర్ సంతోష్ , కామిరెడ్డి నాయుడు, శ్యామ్ పాల్గొన్నారు.




# దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

మండలం కొవ్వూరు పట్టణ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో గల దస్తావేజు లేఖర్లు కొవ్వూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం మణి కి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దస్తావేజు లేఖర్లు వినతిపత్రం అందజేశారు. అనంతరం దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఓటీపి మరియు ఇతరత వ్యవహారము వలన ప్రజలకు తెలియకుండా కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయని దానివల్ల దస్తావేజు లేఖర్లు ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఇటు దస్తావేజు లేఖర్లు చాలా ఇబ్బంది పడుతున్నామని సదరు విధానాలలో మార్పు అవసరమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉక్కుసూరి సత్యనారాయణ, వడ్డాది రాజబాబు, మల్లాది బాబ్జి, పలువురు దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.



# కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని కోరుతూ వీఆర్ఏలు రెండో రోజు కొవ్వూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తూ రెండో రోజు శుక్రవారం ధర్నా నిర్వహించారు.అనంతరం వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వద్దనపు గంగయ్య మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని అర్హులకు ప్రమోషన్, కారుణ్య నియామకాలు వంటి సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ టి సతీష్ కుమార్, కోశాధికారి కె సూర్యచంద్రరావు వీఆర్ఏలు పాల్గొన్నారు.



# పోషక ఆహారంతోనే ఆరోగ్యం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

పోషకాహార వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కొవ్వూరు అర్బన్ ఫస్ట్ అండ్ సెకండ్ సెక్టార్ కి సంబంధించి కమ్యూనిటీ హాల్ మెరక వీధి వాటర్ ట్యాంక్ వన్ టు అంగన్వాడి సెంటర్స్ లో సూపర్వైజర్ ఆధ్వర్యంలో మదర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి పోషకాహారం గురించి గర్భవతులు బాలింతలు ఎటువంటి ఆహారం తీసుకోవాలి ఇతర తల్లులు ఎటువంటి ఆహారం తీసుకోవాలి సిక్స్ టూ త్రీ పిల్లలు ప్రీ స్కూల్ పిల్లలు ఎటువంటి ఆహారం తీసుకోవాలి సమతుల ఆహారం అంటే ఏమిటి ప్రోటీన్ కలిగిన ఆహారం ఏమిటి అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజు ఎందుకని పిల్లలకి పప్పుతో ఆకుకూర కూరగాయలు పెట్టడం జరుగుతుంది. దీని వలన ఉపయోగాలు ఏమిటి చౌకగా దొరికే ఉసిరి జామ నిమ్మ మొదలగు కాయగూరలు మునగాకు కరివేపాకు గోంగూర తోటకూర మొదలగు వాటిలో లో కాస్ట్ లో ఎక్కువ ఐరన్ కంటెంట్ ఉంటుంది కనుక ఇవి ప్రతిరోజు మన భోజనంలో భాగస్వామ్యం చేయాలని అట్లాగే అంగన్వాడీలో ఇచ్చిన స్టాక్ గర్భవతులు బాలింతలు ప్రతిరోజు మీరు తినే ఆహారానికి అదనంగా దీనిని చేర్చుకొని తినాలని పిల్లల యొక్క ఆహారంలో తండ్రులను కూడా భాగస్వామ్యం చేయాలని వారు కూడా పిల్లలకి మంచి ఆహారాన్ని అందించే లాగా బేకరీ ఐటమ్స్ కాకుండా ఫ్రూట్స్ అటువంటివి తినాలని పిల్లలకి అవగాహన కలిగించాలని తండ్రులకు కూడా అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ స్ ఆర్ విజయలక్ష్మి ఉదయభాను ఏఎన్ఎం ప్రశాంతి ఎం ఎస్ కే విజయ గారు అంగన్వాడీ టీచర్స్ గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.



# పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతినెల 30వ తేదీ ఫిబ్రవరి 28వ తేదీన ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ డే "పౌర హక్కుల దినోత్సవం జీవో నెంబర్ 28ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి మండలంలో ఒక గ్రామంలో వార్డులో నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్ ) ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వూరు సబ్ డివిజనల్ అధికారి ఆర్డిఓ. రాణి సుస్మిత కి కెవిపిఎస్ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి. న్యాయవాది జువ్వల రాంబాబు. సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. సుందరబాబు లు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా రాంబాబు డాక్టర్ రాణి సుస్మిత పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా బలహీన వర్గాలు దళితులు నివసించే ప్రాంతాల్లో జరపటం వల్ల ప్రజలకు అలాగే కుల వివక్ష చూపుతూ అంటరానితనం పాటించే వాళ్లకు కుల దురహంకార దాడులకు పాల్పడే వారికి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తే పడే కఠిన శిక్షలు అవగాహన చేసుకొని దాడులకు వెనుకంజ వేస్తారని వివరించారు ఆర్డిఓ రాణి సుస్మిత స్పందిస్తూ జీవో నెంబర్ 128 అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని దళితుల పై దాడులు జరిగే ప్రదేశాల్లో పర్యటించి నిందితుల పై చర్యలు తీసుకుంటామని దళితులకు అండగా ఉంటామన్నారు.



# అధ్వాన్న రోడ్లును పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం నియోజకవర్గంలో అధ్వాన్నంగా తయారైన ప్రధాన బి.ఎన్. రోడ్డు దుస్థితిని శుక్రవారం ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వి.కె. విజయశ్రీ పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఎస్.ఈ. విజయశ్రీ గంధవరం నుండి రోలుగుంట వరకు గల బి.ఎన్. రోడ్డు దుస్థితిని పరిశీలించారు. గతంలో రోడ్డ దుస్థితిపై ఫోరం ఫర్ బెటర్ చోడవరం, న్యాయవాదులు అధికారులు కోర్టును ఆశ్రయించారు. అధికారుల వెంట స్థానిక ఆర్ అండ్ బి అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గోదావరి హారతి కార్యక్రమం పై సమీక్ష సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో అక్టోబర్ 27వ తేదీ కార్తీక సోమవారం గోదావరి హారతిని వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో విభాగాల వారీగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ జెడ్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి శాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.

### భక్తుల సౌకర్యాలు %-% పకడ్బందీ ఏర్పాట్లు

భక్తులకు త్రాగునీటి సదుపాయం, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనేందున ట్రాఫిక్ జామ్లు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రసాదాల పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, బారికేటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ %డ% బి శాఖను ఆదేశించారు.

### ఆరోగ్యం, భద్రత %-% ప్రత్యేక శ్రద్ధ

భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, మెడికల్ ఆఫీసర్ను నియమించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓకు సూచించారు. పంట్లులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ శాఖను ఆదేశించారు. గజేతగాళ్లను ఏర్పాటు చేసి, 15 బోట్లు అందుబాటులో ఉంచి, వారికి ప్రత్యేక టీషర్టు అందించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.

### తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యం

ఈ సందర్భంగా పి.ఆర్. ఆనంద తీర్థాచార్య మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం %-% దాస సాహిత్య ప్రాజెక్ట్ సౌజన్యంతో గోదావరి హారతి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానుండగా, విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ.వి. సుబ్బారావు, పురపాలక సంఘ మేనేజర్ ఎం.భరత్ బాబు, ఏడి మత్స్యశాఖ ఎస్.కె. దిల్షద్, దాస సాహిత్య



ప్రాజెక్ట్ సిబ్బంది, పంపన త్రిమూర్తులు, కలగర శ్రీనివాసు, నిమ్మగడ్డ శివరామకృష్ణ పాల్గొన్నారు.



# కల్కి నుంచి దీపికా పదుకొణె అవుట్

కల్కి' 2898 సినిమా సీక్వెల్ నుంచి ప్రముఖ నటి దీపికా పదుకొణెను తొలగిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. కల్కి ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్రలో నటించిన దీపికా రెండో భాగంలో నటించట్లేదని వైజయంతీ మూవీస్ గురువారం వెల్లడించింది. ఒక ప్రాజెక్ట్‌కు పూర్తి కమిట్‌మెంట్ అవసరమని కానీ దీపికాతో ఆ కమిట్‌మెంట్‌ను కొనసాగించలేకపోయామని నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే దీని వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం వైజయంతీ వెల్లడించలేదు. మరోవైపు తన రెమ్యునరేషన్ పెంచాలని రోజుకు కేవలం ఏడు గంటలే పనిచేస్తానని అలాగే తనతో వచ్చే 25 మంది టీమ్‌కు ఫైవ్ స్టార్ వసతులు కావాలని దీపికా డిమాండ్ చేసిందని కొన్ని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై దీపికా పదుకొణె కానీ ఆమె బృందం కానీ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. ఈ వివాదంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చ నడుస్తుండగా.. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ కల్కి సినిమాలోని ఒక వీడియోని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. కృష్ణుడు అశ్వత్థామతో చెప్పిన 'కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు, నీ కర్మను నువ్వు అనుభవించాల్సిందే' అని చెప్పే డైలాగ్‌ను షేర్ చేశాడు. దీనికి 'జరిగిన దాన్ని మనం మార్చలేం, కానీ తర్వాత ఏం జరగాలో మనమే నిర్ణయించుకోవచ్చు' అని రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌ను నాగ్ అశ్విన్ దీపికాను ఉద్దేశించే పెట్టారని పలువురు కామెంట్లు పెడుతున్నారు.



# దుమ్మురేపుతున్న శాన్వీ శ్రీవాస్తవ

ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆమె తెలుగు సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. ఇంతరభాషల్లో సినిమాలు చేస్తుంది. కానీ అక్కడ కూడా స్టార్ గా ఎదగలేకపోయింది. లవ్లీ సినిమా గుర్తుందా.? ఆది సాయి కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాకు బీఏ జయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది శాన్వీ శ్రీవాస్తవ. తొలి సినిమాతోనే తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది. ఆతర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. సుశాంత్ అడ్డా, మంచు విష్ణు రౌడీ, మరోసారి ఆదితో ప్యార్ మే పడిపోయానే సినిమాల్లో నటించింది. కానీ అవేమి వర్కౌట్ కాలేదు. దాంతో కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆ మధ్య అతడే శ్రీమన్నారాయణ డబ్బింగ్ మూవీతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ సమయంలో శాన్వీ మాట్లాడుతూ తెలుగులో అవకాశాలు రావడం లేదు అని కన్నీళ్లు పెట్టుకుంది. తనకు ఎందుకు ఛాన్స్ లు రాలేదో అర్థం కావడం లేదు అని స్టేజ్ పైనే కన్నీళ్లు పెట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు కన్నడలోనే సినిమాలు చేస్తుంది. అక్కడ కూడా ప్రస్తుతం శాన్వీ శ్రీవాస్తవకు చెప్పుకోదగ్గ సినిమాలు రావడం లేదు. సోషల్ మీడియాతోనే ఈ చిన్నది కాలం గడిపేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.



# కుర్రకారులకు హీటెక్కిస్తున్న అనుపమ పరమేశ్వరన్

అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింపుల్‌గా కనిపిస్తూనే కుర్రకారు మనసుదోచేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు చుడీదార్‌లో తన అంద చందాలతో మతి పోగొడుతుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. అందులో ఒకటి డిజాస్టర్ అయినా మరో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ మరింత ఫామ్‌లోకి వచ్చిందనే చెప్పాలి. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. రీసెంట్‌గా పరదా మూవీతో తెలుగు అభిమానులను పలకరించింది ఈ బ్యూటీ కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కానీ కిష్కిందపురి సినిమాతో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకొంది. ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీతో మంచి ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ బ్లాక్ బస్టర్స్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ చిన్నది తాజాగా చుడీదార్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది.

## మోహన్‌లాల్ వృషభ ట్రైలర్ విడుదల

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'వృషభ'. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీ టీజర్ చూస్తుంటే.. మోహన్‌లాల్ ఇందులో యోధుడి పాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్‌గా ఉన్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

